మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 51 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada

మంగళవారం 07 మే 2024

## రూ.2వేల కోట్ల రైతుభరోసా నిధుల విడుదల

### - రైతుల ఖాతాల్లో జమచేసిన రాష్ట్రప్రభుత్వం

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఐదెకరాలు పైబడి వ్యవసాయ భూమి ఉన్న వారికి రైతుభరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఐదెకరాల లోపు ఉన్న రైతులకు గతంలో ప్రభుత్వం నిధులు ఇచ్చింది. తాజాగా ఐదెకరాల పైబడిన వారికి కూడా రైతుభరోసా

మిగతా 2లో..






## మోదీ నాయకత్వంలో బలమైన దేశంగా భారత్

- రిజర్వేషన్ల రద్దు ప్రచారం దుర్మార్గం
- జగదల్పూర్-పెద్దపల్లి-ధర్మపురి-నిజామాబాద్ రోడ్డు
- కాంగ్రెస్, బీఅర్ఎస్, ఎంఐఎం తబ్లీగిని అనుసరిస్తున్నాయి
- పెద్దపల్లి ప్రచార సభలో -బిజెపి జాతీయ అధ్యక్షుడు జే పి నడ్డా

పెద్దపల్లి,మే 06 (ప్రజా మంటలు): ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.

మిగతా 2లో..

## రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తేస్తాం

- దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం
- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్

భోపాల్ (ప్రజా మంటలు): కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు

మిగతా 4లో..



# వారంటీ లేనీ మోదీ గ్యారంటీ

- హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు కూడా గతంలోనే తీసుకొచ్చాం

## - బీఆర్ఎస్ చెల్లని రూపాయి

- గత కాంగ్రెస్ పాలనలోనే హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా పరిశ్రమలు
- మెట్రో రైలు కూడా రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం - సికింద్రాబాద్ ఎన్నికల ప్రచారంలో సీఎంరేవంత్‌రెడ్డి




హైదరాబాద్, (ప్రజా మంటలు): మోదీ గ్యారంటీలకు వారంటీ అయిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా రేవంత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. ప్రచారంలో మాట్లాడిన సీఎం, హైదరాబాద్‌కు నాడు కాంగ్రెస్ చేసిన ప్రగతిని వివరిస్తూనే, ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మోదీ గ్యారంటీలకు వారంటీ అయిపోయిందని, బీఆర్ఎస్ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని అంబర్‌పేట తిలక్‌నగర్ నుంచి ఫీవర్ ఆసుపత్రి వరకు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. అశేష జనసందోహం

మిగతా 2లో..

## ఢిల్లీ మద్యం కేసులో కవితకు చుక్కెదురు

### - మళ్లీ బెయిల్ తిరస్కరణ



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదరుయ్యింది. బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది. ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశాలు అస్సలు కనిపించట్లేదు. తనకు బెయిల్ మంజూరు చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ రెండింటినీ కోర్టు కొట్టేసింది. దీంతో కవితకు మరో బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది. కాగా.. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేయడానికి అధిష్టానం కవితను స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

మిగతా 2లో..

## కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మరో కుట్ర

### కేజ్రీవాల్‌కు టెర్రరిస్టులతో సంబంధాలట!

### - ఎన్ఐఏ విచారణకు ఎల్‌జీ ఆదేశం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై మరో దర్యాప్తు మొదలయ్యే అవకాశం ఉంది. ఖలిస్థానీ అనుకూల గ్రూపు 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నుంచి ఆప్ నిధులను స్వీకరించినట్లు వచ్చిన ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా స్పందించారు. ఈ అంశంపై ఎన్ఐఏతో విచారణ జరిపించాలని ఆయన సిఫార్స్ చేశారు. ఈ ఆరోపణలను ఆప్ తోసిపుచ్చింది. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మరో కుట్రకు తెర లేపారని అభివర్ణించింది. లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ప్రకారం వీకే సక్సేనాకు ఆప్‌పై ఫిర్యాదు అందింది.

మిగతా 2లో..

# నేడే మూడవదశలో 94 సీట్లకు 12 రాష్ట్రాలలో పోలింగ్

## గుజరాత్ 26, కర్ణాటకలో మిగతా సీట్లకు ఉత్తరప్రదేశ్ లో 10, ఛత్తీస్ గఢ్ 7, మహారాష్ట్రలో 11 సెట్లకు పోలింగ్



హైదరాబాద్ మే 06 (ప్రజా మంటలు): సాధారణ ఎన్నికల్లో భాగంగా మే 7 వ తేదీన జరిగే మూడవ దశ పోలింగ్ లో 12 రాష్ట్రాలలోని, 94 సీట్లకు సీట్లకు పోలింగ్ జరగనుంది. ఇందులో ఉత్తర ప్రదేశ్ లో జరిగే 10 సెట్ల పోలింగ్ భారతీయ జనతా పార్టీకి చాలా ముఖ్యమైనవి. అలాగే గుజరాత్ లోని అన్నీ 26, ఛత్తీస్ గఢ్ లోని మిగతా 7 సీట్లకు, కర్ణాటకలోని మిగతా 14 సీట్లకు, మహారాష్ట్రలోని 11 సీట్లకు పోలింగ్ జరగనుంది. గత రెండు దశల పోలింగ్ సరళి బిజేపి పార్టీకి అనుకూలంగా లేదనే వార్తల నేపథ్యంలో, 3 వ దశ పోలింగ్ బిజేపికి ఎంతో ప్రతిష్టాత్మకం కానున్నాయి.

ఉత్తర ప్రదేశ్ లో పోలింగ్ జరగనున్న 10 సీట్లలో గత ఎన్నికల్లో(2019) 8 సీట్లు బిజేపి, 2 సీట్లు సమాజ వాది పార్టీ గెలిచింది. కానీ ఈ సారి రాజ్ పుట లు, ఠాకూర్ లు బిజేపి కి వ్యతిరేకంగా వోటువేయనున్నారనే వార్తల నేపథ్యంలో, ఇండియా కూటమి కూడా ఇక్కడి నుండి గట్టి పోటీ ఇస్తుంది. బిజేపి కి మొదటి రెండు దశలలో గట్టి పోటీ ఇచ్చిన బహుజన సమాజ పార్టీ, ఈ దశలో బిజేపికి అనుకూలంగా తన అభ్యర్థుల ప్రచారాన్ని తగ్గించి, పరోక్షంగా సహకరిస్తుందనే వారతేలు వస్తున్నాయి.


మాయవతికి ఉత్తరాధికారి అనుకొంటున్న ఆకాశ ఆనంద్ గత మూడునాలుగు రోజులుగా తన ప్రచార సభలను, ర్యాలీలను రద్దు చేసుకోవడం, 6 వ దశలో ఎన్నికలు జరగనున్న జౌన్ పూర్ లోక సభ నియోజక వర్గం లో గతంలో ప్రకటించిన బహుజన సమాజ పార్టీ అభ్యర్థి దనుంజయ సింగ్ భార్య శ్రీకళా రెడ్డి టిక్కట్టును మార్చి యాదవ్ కు ఇవ్వడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తుంది.

కర్ణాటకలో బిజేపి కూటమిలోని జెడిఎస్ పార్టీ నేత, మాజీ ప్రధాని హెచ్ డి దేవ గౌడ కొడుకు రెవన్న, అతని కొడుకు, హాసన్ లోకసభ నియోజకవర్గం నుండి పోటీ చేసిన ప్రజ్వల రెవన్న పై వచ్చిన లైంగిక కుంభకోణం ఆరోపణల నేపథ్యంలో జరుగుతున్న పోలింగ్ బిజేపికి పెద్ద తలనొప్పిగా మారాయి. ప్రజ్వల రెవన్న విదేశాలకు పారిపోవడానికి బిజేపి సహకరించిందని, అన్నీ తెలిసి ప్రధాని మోడి కూడా ఈ కుటుంభానికి సహకరిస్తున్నాడానే ఆరోపణలను ఎదుర్కొంటున్న బిజేపికి వోటర్లు ఎలా సమాధానమిస్తారో చూడాలి. గతశ డిశెంబల జరిగిన శాసన సభ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బిజేపి, 2019 ఎన్నికల్లో మొత్తం 26 లో, 25 సీట్లు గెలుచుకోంది.

గుజరాత్ లోని 26 సీట్లకు ఒకే దశలో జరుగుతున్న పోలింగ్ కూడా బిజేపికి దాదా పుట్టిస్తుంది. గత ఎన్నిక(2019)ల్లో 26 కు 26 సీట్లు గెలుచుకొన్న బిజేపికి ఈ సారి కేంద్ర మంత్రి పురుషోత్తమ రూపాలి రూపంలో స్వపక్షంలోనే విపక్షంలా, ఆయన పొరపాటున రాజ్ పుత్ లపై చేసిన వ్యాకహాయలు గుజరాత్ లోనే కాకుండా రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లలో కూడా ప్రకంపపనాలు సృష్టించాయి. గతంలో

మిగతా 4లో..

## ప్రజా నాడి




## త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం

### - ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరిప్రమేయమున్న చట్టపరమైన చర్యలు

### - సీపీ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు): ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కోనసాగుతుందని హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్?రెడ్డి వెల్లడించారు. త్వరలో ఈ కేసుకు సంబంధించిన అన్నీ వివరాలను మీడియాకు వెల్లడిస్తామన్నారు. న్యాయస్థానం అనుమతిస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిందితులు ఆధారాలను ధ్వంసం చేసినా దర్యాప్తు బృందం వాటిని సేకరించారన్నారు. ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్న చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీపీ వెల్లడించారు. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో పలు కొత్త విషయాలు

మిగతా 2లో..

## ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్రాన్ని శాసిస్తాం

- యువకులు ఆవేశంతో కాకుండా ఆలోచనతో ఓటేయాలి
- మోదీని వ్యతిరేకించాను కాబట్టే కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టారు
- నేను బెదిరింపులకు భయపడే రకం కాదు
- నిజామాబాద్ రోడ్ షోలో కేసీఆర్



నిజామాబాద్ (ప్రజా మంటలు): మోదీకి మెజార్టీ వస్తలేదు. ఎన్డీఏ కూటమికి 250 కంటే మించి సీట్లు రావు. మనం 14 ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్ర రాజకీయాల్లో తెలంగాణ కీలకంగా మారుతుంది. బీజేపీ, కాంగ్రెస్ గవర్నమెంట్ రాదు. ప్రాంతీయ శక్తులే ఏర్పాటు చేసే గవర్నమెంటే వస్తది. అప్పుడు మనది కీలక పాత్ర అయితది. ఈ రాష్ట్రంలో బీజేపీ వారిని ఓడించింది బీఆర్ఎస్సే. కాంగ్రెస్ పార్టీ కాదు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కైతాయి.. ఆ మోసం కూడా చేస్తరు. కాబట్టి ఇప్పుడు రైతులకు రైతుబంధు ఎలా వేస్తున్నారో.. అలానే అన్ని హామీలు అమలు కావాలంటే.. బీఆర్ఎస్ అయితేనే పేగులు తెగేదాకా కొట్లాడుతది. బాజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా అని కేసీఆర్ అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని

మిగతా 4లో..

## ఉరుములు, మెరుపులతో పలు జిల్లాల్లో వర్షాలు..

### - ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. సోమవారం నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాల పల్లి, హన్మకొండ, యాదాద్రి భువనగిరి,

మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి

## వారంటీ లేనీ మోదీ గ్యారంటీ

మధ్య జై కాంగ్రెస్ నినాదాలతో కార్యక్రమం హోరెత్తింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, గత కాంగ్రెస్ పాలనలోనే హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. గతంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు తీసుకొచ్చామని చెప్పారు. మెట్రో రైలు కూడా రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని రేవంత్‌రెడ్డి వివరించారు. గతంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ బలహీనవర్గాల కోసం ఏమైనా చేశారా? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఉప్పల్‌లో నిర్వహించిన రోడ్ షోలో రేవంత్ ప్రసంగించారు. పంపకాల్లో కేసీఆర్‌తో తేడా వచ్చి రాజేందర్ భారాస నుంచి బయటకు వచ్చారని విమర్శించారు. అంతేతప్ప ప్రజల కోసం కాదని ఆరోపించారు. ఉప్పల్‌లో పనులు నిలిచిపోయిన ఫ్లైఓవర్ గురించి కేంద్రాన్ని ఎప్పుడైనా ఈటల అడిగారా అని నిలదీశారు. కరోనా సమయంలో సీఎస్‌ఆర్ నిధులు దోచుకుతింటుంటే నోరెత్తలేదన్నారు."లోక్‌సభ ఎన్నికల్లో భారాస పోటీలోనే లేదు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 35 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు. 40 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ తీసుకుంటున్నాయి. దాదాపు 50లక్షల కుటుంబాలు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పొందుతున్నాయి. కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం ఈనెల 13 వరకు ఇలాగే కొనసాగాలి. సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

## రైతుభరోసా నిధుల విడుదల

నిధుల చెల్లింపులు ప్రారంభించారు. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును ప్రభుత్వం జమ చేసింది. రూ.2000 కోట్లకు పైగా నిధులను విడుదల చేసినట్లు సమాచారం. మూడు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తవుతుందని సమాచారం.కాగా రాష్ట్రంలో వడగళ్ల వానలకు దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టపరిహారం చెల్లించేందుకు సర్కారు చర్యలకు ఉపక్రమించింది. రెవెన్యూ శాఖ సహజ ప్రకృతి విపత్తుల నిర్వహణ కింద 15 కోట్ల 81 లక్షల 41 వేల రూపాయలను రైతులకు పరిహారంగా మంజూరు చేస్తూ ఆర్థికపరమైన అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఏడాది యాసంగి సీజన్‌లో భాగంగా మార్చి 16 నుంచి 24వ తేదీ వరకు కురిసిన వడగండ్ల వర్షాల ప్రభావంతో కామారెడ్డి, నిజామాబాద్, రాజన్నసిరిసిల్ల, సిద్ధిపేట, మెదక్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కరీంనగర్, సంగారెడ్డి తదితర పది జిల్లాల్లో పంట నష్టం జరిగింది. క్షేత్రస్థాయిలో సర్వే చేసిన అనంతరం 15 వేల 814.03 ఎకరాల విస్తీర్ణంలో వివిధ వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.ప్రభుత్వ పెద్దల హామీ మేరకు 15 కోట్ల 81 లక్షల 40 వేల రూపాయలు రైతులకు పంట నష్టపరిహారం కింద చెల్లించాల్సి ఉన్న దృష్ట్యా, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆగిపోయింది. రైతుల ఇబ్బందులు పరిగణలోకి తీసుకుని ఆ మొత్తం విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరగా ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తదనుగుణంగా నష్టపరిహారం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో, సోమవారం లేదా మంగళవారం లోపు పూర్తి స్థాయిలో జమ చేయడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ఇందుకు సంబంధించి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరుతో లింకేజీ లేకపోతే తక్షణమే బ్యాంకు వెళ్లి రైతులు అనుసంధానం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. ప్రతి రైతు కూడా ఆ మొత్తం నష్టపరిహారం సాయం వ్యవసాయ సంబంధ పెట్టుబడుల కోసం వినియోగించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకొని ఇంతకు మునుపెన్నడూ లేని విధంగా పంట నష్టం సంభవించిన నెలన్నర రోజుల వ్యవధిలోనే ఈ నష్టపరిహారం అందించడం రైతులకు పెద్ద ఉపశమనంలా చెప్పవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## ఢిల్లీ మద్యం కేసులో కవితకు చుక్కెదురు

ఇదే విషయాన్ని కోర్టుకు తెలియజేస్తూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని చెప్పినప్పటికీ రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. మరోవైపు.. మహిళగా పీఎంఎల్‌ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ అర్హత ఉందన్న విషయాన్ని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇదివరకే న్యాయస్థానం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇవాళ కవిత బెయిల్‌పై రౌస్ ఎవిన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.. తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు.కాగా.. లిక్కర్ కేసులో మార్చి 15న కవితను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే తీహార్ జైల్లో ఉన్న ఆమెను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. గత నెల 22న రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరుగ్గా న్యాయమూర్తి కావేరీ బవేజా తొలుత మే-02కు తీర్పు రిజర్వు చేశారు. అయితే మే2న తీర్పు వస్తుందని అంతా భావించగా.. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే6కు రిజర్వ్ అయ్యింది. ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒకవేళ కవితకు బెయిల్ లభిస్తే జ్యుడీషియల్ రిమాండ్ నుంచి మినహాయింపు లభిస్తుందని అందరూ భావించారు కానీ.. అదేమీ జరగలేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు తిరస్కరిస్తూనే ఉన్నది. ఆ మధ్య తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని బెయిల్ మంజూరు చేయాలని కోరినప్పటికీ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరగా కోర్టు తిరస్కరించింది.

## కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మరో కుట్ర

**కేజ్రీవాల్‌కు టెర్రరిస్టులతో సంబంధాలట! - ఎన్ఐఏ విచారణకు ఎల్‌జీ ఆదేశం**

'ది వరల్డ్ హిందూ ఫెడరేషన్'కు చెందిన ఆషూ మోంగియా దీనిని పంపారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శికి ఎల్జీ పంపిన సిఫార్సుల ప్రకారం.. 1993 దిల్లీ పేలుళ్ల నిందితుడుదేవేందర్ పాల్ భుల్లర్‌ను విడిపించేందుకు సాయం చేయడం కోసం, ఖలిస్థానీ అనుకూల భావాలను సమర్థించేందుకు 16 మిలియన్ డాలర్లను ఎస్ఎఫ్‌జే నుంచి ఆప్ అందుకొన్నట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. దీనికి ఫిర్యాదుదారులు ఎలక్ట్రానిక్ ఆధారాలను కూడా జోడించారన్నారు. వీటిపై ఫోరెన్సిక్ పరీక్షలు సహా దర్యాప్తు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.ఇక 2014 జనవరిలో కేజ్రీవాల్ నుంచి ఇక్బాల్ సింగ్‌కు వెళ్లిన లేఖను కూడా దీనిలో ప్రస్తావించారు. "ఇప్పటికే ఆప్ ప్రభుత్వం ప్రొఫెసర్ భుల్లర్‌ను విడుదల చేయాలని రాష్ట్రపతికి సిఫార్సు చేసింది" అన్న విషయాన్ని వెల్లడించారు. గవర్నర్ తన ఫిర్యాదుకు ఎస్ఎఫ్‌జే ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూపై ఇటీవల కేజ్రీవాల్ చేసిన ఆరోపణల వీడియోను జోడించారు.లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్ఐఏ దర్యాప్తునకు సిఫార్స్ చేయడంపై ఆప్ స్పందించింది. "ఎల్జీ సర్ భాజపా ఏజెంట్. దిల్లీలో ఏడు సీట్లను ఆ పార్టీ ఓడిపోబోతోంది. అందుకే కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా తెరతీసిన మరో కుట్ర ఇది. పంజాబ్ ఎన్నికలకు ముందే ఆ పార్టీ దీనిని సిద్ధం చేసింది" అని దిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు.అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కి 2014-22 మధ్య ఖలిస్థానీ గ్రూపుల నుంచి 1.6 కోట్ల డాలర్ల మేర (సుమారు రూ.133.48 కోట్లు) డబ్బులు అందాయని ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ఈ ఏడాది మార్చిలో ఆరోపించిన విషయం తెలిసిందే. డబ్బు ముట్టజెప్పినట్లయితే ఉగ్రవాది దేవీందర్ పల్‌సింగ్ భుల్లర్‌ను జైలు నుంచి విడుదల చేయిస్తానని 2014లో కేజ్రీవాల్ (దిల్లీ ముఖ్యమంత్రి) ప్రతిపాదించినట్లు ఈసందర్భంగా పేర్కొన్నాడు. ఖలిస్థాన్ అనుకూల సిక్కులతో న్యూయార్క్‌లోని రిచ్‌మండ్ హిల్‌లో ఒక గురుద్వారాలో జరిగిన సమావేశంలో ఈ హామీ లభించినట్లు తెలిపాడు.

## ఉరుములు, మెరుపులతో పలు జిల్లాల్లో వర్షాలు..

రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ నెల 8న జనగామ, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు.. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. అలాగే, ఈ నెల 9, 10 తేదీల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, మహబూబాబాద్, ములుగు, ఖమ్మంతో పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

## డ్యూటీలో ఉన్న డాక్టర్ పై దాడి చేయడం అమానుషం

మెట్ పల్లి మే 06 (ప్రజామంటలు):
మెట్ పల్లి ఐఎంఏ మెట్పల్లి అధ్యక్షులు డాక్టర్ జె గంగాసాగర్ పత్రిక మిత్రులతో మాట్లాడుతూ... నిన్న కోరుట్ల ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగిన సంఘటనపై ఖండించారు. ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న డాక్టర్ పై కిరోసిన్ చల్లడం డ్యూటీలో ఉన్న డాక్టర్ పై దాడి చేయడం హాస్పిటల్ సిబ్బందిపై కొంతమంది దాడి చేసి కొట్టడం దీనిని మా ఐఎంఏ మెట్పల్లి తరపున ఖండిస్తున్నామని కారణమైన వారిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నట్టు మెట్పల్లి ఐఎంఏ యూనియన్ తరపున సెక్రెటరీ డాక్టర్ ఆనంద్ బాబు, జాకబ్ కిరణ్ , శ్రీకాంత్ ,డాక్టర్ రమేష్ ,డాక్టర్ విద్యాసాగర్ , డాక్టర్ త్రిలోక్ ఈ సంఘటనను ఖండిస్తున్నట్టు తెలిపారు.

## త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం

బయటకు వచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా కేఎంఆర్ వాట్సప్ గ్రూప్ పేరిట కామారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రత్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి వెంకట రమణారెడ్డిపై నిరంతరం నిఘా ఉంచారని దర్యాప్తులో తేల్చారు. ఎస్?ఐబీ మాజీ డీఎస్సీ ప్రణీత్ రావు నేతృత్వంలో ప్రత్యేకంగా కేఎంఆర్ పేరిట వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి, వెంకటరమణారెడ్డి ప్రధాన అనుచరుల కదలికలను పరిశీలిస్తూ గ్రూపులో చర్చించుకునే వారని దర్యాప్తులో గుర్తించారు. అంతే కాకుండా పోల్-2023 పేరిట వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యర్థి పార్టీలకు సంబంధించిన నేతల కదలికలపై అదనపు ఎస్పీ తిరుపతన్న నేతృత్వంలో నిఘా ఉంచారని నిర్ధారించారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేయగా, మరో ఇద్దరిని నిందితుల జాబితాలో చేర్చారు. ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావును ఏ1-గా, ఓ మీడియా సంస్థ అధినేత శ్రవణ్‌రావును ఏ6-గా చేరుస్తూ నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు.ఈ కేసులో ప్రభాకర్‌రావు, శ్రవణ్ పరారీలో ఉన్నట్లు న్యాయస్థానానికి దర్యాప్తు బృందం వెల్లడించింది. ఇప్పటివరకు నిందితుల వాంగ్మూలాల్లో వీరిద్దరి ప్రస్తావన వచ్చినా, సాంకేతిక కారణాలతో పేర్లను చేర్చలేదు. కానీ వీరు పరారీలో ఉన్న నిందితులుగా చూపడం చర్చనీయాంశంగా మారింది. కేసును పునాది నుంచి తీసుకొస్తున్నాం. ఈ కేసు కోర్టులో ప్రాసెస్ జరుగుతోంది. రెడ్ కార్నర్ నోటీసులతో పరారీలో ఉన్న నిందితులను రప్పిస్తాం. ఆధారాలను ధ్వంసం చేయాలని నిందితులు ఎంత కష్టపడినా మేం వాటిని సేకరించాం. ఈ కేసులో ఎవరు ఉన్నా వారిపై చట్టపరమైన చర్యలు చేపడతాం అని అన్నారు.

## ఆపరేషన్ వికటించి, రోగి నాలుగేళ్ళుగా నరకయాతన..

**పట్టించుకోని వైద్యుడు - పీఎస్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు**



సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):
డాక్టర్ నిర్లక్ష్యంతో ఆపరేషన్ వికటించగా, గత నాలుగు సంవత్సరాలుగా ఓ పేషేంట్ నరకయాతన అనుభవిస్తున్న ఉదంతం వెలుగు చూసింది...బాధితుడి కథనం ప్రకారం..ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ లోని పేద కుటుంబానికి చెందిన సతీష్ అనే వ్యక్తి అనారోగ్య కారణాలతో గత 2019 డిసెంబర్ నెలలో హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 లోని ఎస్ క్లినిక్ లో అడ్మిట్ అయ్యాడు. ఫైల్స్ తో బాధపడుతున్న సతీష్ కు వైద్యులు సర్జరీ చేశారు. అయితే వైద్యుడి నిర్లక్ష్యంతో సర్జరీ ఫెయిల్ కావడంతో అప్పటి నుంచి మోషన్ బట్టల్లోనే పడుతోంది. ఈ విషయమై ఎన్నోసార్లు సతీష్ తన కుటుంబసభ్యులతో కలసి హైదరాబాద్ కు వ్యయప్రయాసాల కోర్చి ఆసుపత్రికి వస్తున్నప్పటికీ సదరు డాక్టర్ ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో సతీష్ ఇబ్బందులు పడుతున్నాడు. తన అనారోగ్య సమస్యలు చెబితే డాక్టర్ తగిన మందులు ఇవ్వకుండా సైకాలజికల్ మెడిసన్స్ ను ఇస్తున్నాడని బాధితుడు పేర్కొన్నారు. ఓ వైపు ఆసుపత్రి వైద్య ఖర్చులు, ప్రతిసారి హుస్నాబాద్ నుంచి హైదరాబాద్ కు రావడానికి రవాణా ఖర్చులు పెరిగి, అప్పుల పాలయ్యానని సతీష్ వాపోయాడు. తిరిగి సర్జరీ చేస్తానని డాక్టర్ చెప్పి నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడంతో గత నెల బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో సతీష్ ఫిర్యాదు చేశారు. అయితే తాము ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోమని, కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు తమ పరిధిలోకి వస్తాయని పోలీసులు చెప్పి, అక్కడి నుంచి పంపించినట్లు బాధితుడు వాపోయాడు. సర్జరీ కోసం తాను ఆసుపత్రికి వెళితే , డాక్టర్ తనను చూసి తనకు పరిచయం ఉన్న ఎస్.ఐ కి చెప్పి కానిస్టేబుళ్ళను ఆసుపత్రికి రప్పించి, తనను ఆసుపత్రికి రావద్దంటూ..బెదిరిస్తున్నారని సతీష్ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం స్పందించి, తన అనారోగ్య సమస్యలను నయం చేయాలని, తనకు న్యాయం చేయాలని సతీష్ ప్రాధేయ పడుతున్నాడు.

## త్రివేండ్రం అనంత పద్మనాభ స్వామి దేవస్థానంలో 'ధనశ్రీ' నాట్య ప్రదర్శన



భీమదేవరపల్లి మే 06 (ప్రజామంటలు): మయూరి నాటకళాక్షేత్రం కుండే అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ వాసి రామారపు ధనశ్రీ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం అనంత పద్మ స్వామి సన్నిధిలో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన పలువురిని అలరించింది. ముల్కనూర్ గ్రామానికి చెందిన రామరపు సంధ్యారాణి రాజుల కూతురు 8 సంవత్సరాల నుండి నిత్య సాధన చేస్తుంది. మయూరి నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో పలు నృత్య ప్రదర్శనలు చేసి అనేక అవార్డులు గెలుచుకుంది. ధనశ్రీ ప్రతిభకు సన్మానం చేసి అవార్డు ప్రధానం చేశారు. గతంలో తన ప్రతిభతో రవీంద్ర భారతి, త్యాగరాయ గానసభ వివిధ కార్యక్రమాల్లో అవార్డులు గెలుచుకుంది. గురువు కుండే అరుణ రాజ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులు అని కొనియాడారు.

## జగ్గాసాగర్ గ్రామ శివారులో ఈతవనం దగ్ధం



మెట్ పల్లి మే 06 (ప్రజామంటలు):
మెట్ పల్లి 7 వేల ఈతచెట్లు అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి అగ్నికి ఆహుతి అయి సంఘటన స్థలాన్ని మెట్పల్లి మాజీ సర్పంచ్ పూదారి నర్సాగౌడ్ ప్రదేశ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సంఘ కన్వీనర్ గా న్యాయవాది చర్లపల్లి ఆనంద్ గౌడ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఈ ఈతవరం అగ్ని ప్రమాదానికి గురై 7 వేల ఈత చెట్లు కాలిపోవడం గీత కార్మికులకు చాలా నష్టం జరిగిందని ఈ నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఈ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య నాయకులకు కలిసి నష్టపరిహారం చెల్లించేలా కృషి చేస్తానని . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నర్సింగారావు దృష్టికి తీసుకెళ్లి వెంటనే నష్టపరిహార పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## నేడు వాడుగానంబి ఆచార్య తిరునక్షత్ర మహోత్సవం ఆహ్వాన పత్రిక కరపత్రం విడుదల



మెట్ పల్లి మే 06 (ప్రజామంటలు):
మెట్ పల్లి వాడుగానంబి ఆచార్య తిరునక్షత్ర మహోత్సవ ఆహ్వాన పత్రిక కరపత్రం విడుదల చేయడం జరిగింది.జగద్గురు రామానుజాచార్యుల అత్యంత ప్రియమైన శిష్యునిగా ఉన్న వడుగనాంబి ఆచార్యుల పరంపరంలో ఉన్నటువంటి మనందరికీ జీవనం ధాన్యం అటువంటి వాడిగానాంబి తిరునక్షత్రమును నేడు మంగళవారం 10 గంటలకు మెట్టుపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుపుకొనుటకు శ్రీమాన్ కుమారం సీతారామాచార్యులు మన అందరితో సగోస్తి చేయడానికి వీచేస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణ గ్రామీణ ప్రజలందరూ రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇల్లెందుల కృష్ణమాచారి, శ్రీపాద రంగయ్య, బట్టల నరసింహ చారి, గన్నారపు నరసింహ చారి, నాంపల్లి శ్రీనివాస్, నిర్మల శ్రీనివాస్ సీతారామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్ సిరికొండ భారతి రాజన్న

**కండువా కప్పి ఆహ్వానించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**



జగిత్యాల మే 06 (ప్రజామంటలు):
పట్టణంలోని 10 వ వార్డ్ (లింగంపేట) లో వివిధ పార్టీలకు చెందిన దళిత నాయకులు కౌన్సిలర్ సిరికొండ భారతి రాజన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 10 వార్డుకు చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ నాయకత్వంలో బలమైన దేశంగా భారత్

ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. దళిత, ఆదివాసి, ఓబిసి రిజర్వేషన్లను ముస్లింలకు ఎలా కట్టపెట్టిందో ఆ పార్టీ మేనిఫెస్టో చూస్తే కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోతుందని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాసే శ్రీనివాసుకు మద్దతుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జన సభలో పాల్గొన్న నడ్డా కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై పదునైన విమర్శలు చేశారు. బిజెపికి నాలుగువందల సీట్లు ఇస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయన్నారు. మతపరమైన రిజర్వేషన్లు చేయరాదని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, ఆయినా ముస్లీములకు 4శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించి విఫలం ఆయిందని గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలను పక్కన పెట్టి చట్టం చేసి మరీ నాలుగు శాతం రిజర్వేషన్లను అమలు చేసిన రజాకర్ పార్టీగా కాంగ్రెసును నడ్డా అభివర్ణించారు.ముస్లీములకు ఇచ్చిన రిజర్వేషన్లు ఎవరి కోటా నుండి ఇచ్చారని ప్రశ్నించారు.కర్ణాటకలో సైతం ఇదేవిధంగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య ముస్లీములకు రిజర్వేషన్లు ప్రకటించినట్లు తెలిపారు. తాము తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన వెంటనే మతపరమైన రిజవేషన్లు ఎత్తేస్తామని స్పష్టం చేశారు.ఆర్థికమైన శక్తిగా భారత్ మోదీ నేతృత్వంలో భారత్ అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదని 8శాతం జిడిపితో 5వ స్థానానికి చేరుకుందన్న ఆయన, ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరుకుందని ఆనందం వ్యక్తం చేశారు.మేడ్ ఇన్ చైనా నుండి మేడ్ ఇన్ ఇండియా వస్తువులను తయారు చేసుకునే స్థాయికి భారత్ పయనించడం చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. హిర పేరుతో దేశంలో 56వేల కిలోమీటర్ల రహదారులు, 52వేల కిలోమీటర్ల రైల్వే లైన్ల విద్యుతీకరణ, 26వేల కిలోమీటర్ల ఇంటర్నెట్ లైన్ల విస్తరణ, 2లక్ష గ్రామాల్లో సిఎస్సి సెంటర్ల ఏర్పాటు, 148 విమానాశ్రాయాల నిర్మాణం వంటి వాటిని విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు.ప్రధాని అన్నయోజన పథకంలో భాగంగా అయిదేళ్ళుగా 80కోట్ల ప్రజలకు ఉచితంగా బియ్యం, పప్పులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్న నడ్డా 25కోట్ల మంది నిరుపేదలను పేదరికం నుండి విముక్తి చేయడం జరిగిందని తెలిపారు.ఆయుశ్మాన్ భారత్ కింద రూ.5లక్షల వరకు ఆరోగ్యభీమా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని ఆయన అన్నారు. 60 ఏళ్ళు దాటిన వృద్దులకు కూడా అయుశ్మాన్ భారత్ పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. 4కోట్ల రెండు పడకల గదుల నిర్మాణం చేశామని, రాబోయే అయిదేళ్ళలో మరో మూడు కోట ఇళ్ళను నిర్మిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రజలకు అందించడంలో విఫలం అయ్యారని ఆగ్రహించారు.కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రజాకర్ల ఎజెండాను అమలు చేస్తున్నాయని అన్నారు.

## రాజ్యాంగాన్ని రద్దు చేస్తా అన్నది కేసీఆర్

**అక్షింతలు పంచితే అవమానిస్తారా? - సీఎం రేవంత్ గాడిద గుడ్డు బొమ్మతో తిరుగుతున్నడు**

**గుర్తు ఏంటో తెలియక ఓటర్ల అయోమయం - బిజెపి అధికారంలోకి రావాలని కార్యకర్తలతో బండి సంజయ్ ప్రతిజ్ఞ**



భీమదేవరపల్లి మే 06 (ప్రజామంటలు):
ఈ నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బెజెపీ అధికారంలోకి రావాలని కరీంనగర్ నుండి బీజేపీ మాజీ పార్లమెంట్ సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ముల్కనూర్ లో నాయకులతో, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించాడు. సోమవారం బీమదేవరపల్లి మండల బిజేపీ మండలాధ్యక్షుడు పృధ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ముల్కనూర్ సాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధులుగా తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, తెలంగాణకు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయాడని అన్నాడు. దేశంలో బిజెపికి 400 సీట్లు వచ్చేదాకా పోరాడుతామని, తిరిగి మూడవసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చూస్తామని అన్నాడు. బిజెపి అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లను మరింత పకడ్బందీ చేస్తామని అన్నాడు. అంతేగాని రిజర్వేషన్లను రద్దు చేయమని భగవంతుడు సాక్షిగా ప్రమాణం చేశారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను పక్కాగా అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంలా మోసపూరితమైన మాటలు ఉండవని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుండి పలువురు మాజీ తాజా సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి, లక్కిరెడ్డి తిరుమల, జంపాల సంతోష్, వేణుగోపాలరావు, సదానందం, స్వరూప, శ్రీనివాస్, మాచర్ల కుమారస్వామి, గండు సారయ్య, సతీష్, రవీందర్ రెడ్డి, ఊస కోయిల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పకుండా గ్యారంటీ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం

## ఆగస్టు లోపల రెండు లక్షల రుణమాఫీ చేస్తాము

## కార్నర్ మీటింగ్లో మంత్రి పొన్నం ప్రభాకర్





ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం కార్నర్ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని బిజెపి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ తెలంగాణలో లక్షల కోట్లు అప్పు చేసిందని అన్నారు తెలంగాణ బందిలను విముక్తి చేసి ప్రజలకు స్వేచ్ఛను కల్పించామని అన్నారు కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని పార్లమెంటు కు పంపలని అన్నారు.. ఆగస్టు లోపల రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు . ఉచిత బస్సులో అమలు చేసి అక్కాచెల్లెళ్లకు ఆర్టీసీలో ప్రయాణించే విధంగా అమలు చేశామని అన్నారు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సంతాజి గోలి రాజేశ్వరరావు, దరువు ఎల్లన్న, మంజులక్క, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, గుడెల్లి నవీన్, తంగళ్ళపల్లి రమేష్, శనిగరపు వెంకటేష్, పాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 8న మెట్ పల్లికి ప్రొఫెసర్ కోదండరాం రాక

### కోదండరాం సదస్సును విజయవంతం చేయండి
### టీజేయస్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి,
### కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ల పిలుపు

మెట్ పల్లి /జగిత్యాల మే 06 (ప్రజామంటలు):
తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రో. కోదండరాం ఈనెల 8 బుధవారం మెట్ పల్లిలో పర్యటించనున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి లు తెలిపారు. సోమవారం మెట్ పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నిజామాబాద్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక మనోహర్ గార్డెన్ - మెట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కోసం బుధవారం ఉదయం 10-00 గంటలకు నిర్వహించే ఈ సదస్సులో కోదండరాం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో కూడా టీజేయస్ మద్దతుతో బీఆరెస్ సర్కార్ ని ఎలా పారదోలమో, అలాగే నేటి లోకసభ ఎన్నికల్లో కూడా బిజెపి ని పారదోలాడానికి టీజేయస్ పార్టీ కృషి చేస్తుందని గుర్తు చేశారు. కావున ప్రొఫెసర్ కోదండరామ్ పాల్గొననున్న మెట్ పల్లి సదస్సులో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆయన పర్యటనని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు అల్లంకి శ్రీనివాస్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు జిల్లపల్లి దిలీప్ కుమార్, నాయకులు కాట దశరథ్ రెడ్డి, మ్యాన సతీష్, కేషపాక తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'గల్ఫ్ కార్మిక ద్రోహి..

**'గప్పాల అరవింద్' పేరిట చార్జిషీట్ విడుదల**
**ఎంపీ అరవింద్ పై నాలుగు ప్రశ్నలు సంధించిన టీపీసీసీ ఎన్నారై సెల్**
**రామ కిష్టయ్య సంగన భట్ల**




2019 లో మాయ మాటలతో గల్ఫ్ కార్మికుల ఓట్లు కొల్లగొట్టి నిజామాబాద్ ఎంపీగా గెలిచిన ధర్మపురి అరవింద్ గల్ఫ్ కార్మికును మోసం చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. "గల్ఫ్ కార్మిక ద్రోహి... గప్పాల అరవింద్" పేరిట టీపీసీసీ ఎన్నారై సెల్, గల్ఫ్ కాంగ్రెస్ నాయకులు సోమవారం గాంధీ భవన్ లో ఒక చార్జిషీట్ ను విడుదల చేశారు. మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, టీపీసీసీ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, కేరళ ప్రవాసి కాంగ్రెస్ నేత మునీర్ తో కలిసి ఎంపీ అరవింద్ పై చార్జిషీట్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

చార్జిషీట్ లోని నాలుగు ప్రశ్నలకు జవాబు ఇవ్వకపోతే... ఈ పార్లమెంటు ఎన్నికల్లో అరవిందుకు గల్ఫ్ కార్మికుల ఓట్లు అడిగే నైతిక అర్హత ఉండదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.



ఎంపీ అరవింద్ పై సంధించిన నాలుగు ప్రశ్నల వివరాలు... 2020 సెప్టెంబరు కేంద్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల పొట్టగొడుతూ... కనీస వేతనాలు 30 నుండి 50 శాతం వరకు తగ్గిస్తూ సర్కులర్లు జారీ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి కనీసం ఒక వినతిపత్రం కూడా ఇవ్వడం చేతకాని అసమర్థుడు అరవింద్ అని పేర్కొన్నారు.

'ప్రవాసి భారతీయ బీమా యోజన' లో సహజ మరణాన్ని చేర్చకుండా గల్ఫ్ కార్మికుల బతుకులతో బీజేపీ ప్రభుత్వం ఆడుకుంటే... అరవిందు కేంద్ర ప్రభుత్వంతో చర్చించకుండా తప్పించు తిరిగిన 'గల్ఫ్ ద్రోహి' అని ఆరోపించారు. హైదరాబాద్ లో సౌదీ అరేబియా, కువైట్ దేశాల కాన్సులేట్ ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ కూడా రాయటం చేతకాని అజ్ఞాని అరవింద్ అని విమర్శించారు.

# ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్

మహాదేవపూర్ మే 06 (ప్రజామంటలు):



మండలం లోని బేగ్లూర్, కుదురుపల్లి గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారంనాడు జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు వేసవికాలంలో భాగంగా అధికంగా ఎండలు ఉండడంతో ఉపాధిహామీ కూలీలకు చల్లని మజ్జిక ప్యాకిట్లు పంపిణీ చేశారు.అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ తర్వాత ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుంది అని ఉపాధిహామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు, ప్రతి మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు,పంటలకు కనీస మద్దతు ధర హామీ చట్ట బద్దత, ఆరోగ్యబీమా 25 లక్షలు వైద్య సహాయం,యూవతకు 30 లక్షల ఉద్యోగాలు ఇస్తాము అని అన్నారు.ఈ నెల 13వ తేదీన జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, పాక్స్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీపీ బి. రాణి బాయి రామారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, మండల నాయకులు ములుకల పోచమల్లు, మల్లగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సల్ల సమ్మిరెడ్డి, ఆకుల రాజయ్య, తిరుపతి, జయంత్, శంకరయ్య, ములుకల లక్ష్మి నారాయణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, ఉప సర్పంచులు దొడ్ల అశోక్, గోగుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు చల్ల సమ్మిరెడ్డి,సిద్ధి శంకర్, గోగుల ప్రవీణ్,మాదరి మధు,ఆమురాజి నాగరాజు, మారబోయిన రాజయ్య, కాంగ్రేస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లను రద్దుచేస్తామన్న బీజేపీని భూస్థాపితం చేద్దాం

### దానం నాగేందర్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించండి
### మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య



సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):
దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలన్నా, మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రక్షణ కావాలన్నా కేంద్రంలో బీజేపీ ని గద్దె దించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య అన్నారు. సోమవారం బన్సీలాల్ పేట్ డివిజన్ లోని న్యూ బోయిగూడలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజి రమేష్, మన్నే శ్రీధర్ రావులతో కలిసి చెన్నయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. సామాన్యులకు ఓటు హక్కు, రిజర్వేషన్లు వచ్చింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే అన్న సంగతి ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించాలని కోరారు. అలాంటి గొప్ప రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్న బీజేపీని తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పలు బస్తీలలో మాలలను దళిత బహుజనులను, బీసీలను, మైనారిటీలను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ ల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేయ చూస్తున్న బిజెపి పార్టీని లోక్ సభ ఎన్నికల్లో ఓడించాలని విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయటంతో పాటు సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి దళిత సమాజాన్ని కేసీఆర్ మోసం చేశారన్నారు.సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు. సనత్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ రమేష్ బాబు, బన్సీ లాల్ పేట డివిజన్ ప్రెసిడెంట్ పార్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ఐతా చిరంజీవి, తెలంగాణ అడ్వకేట్స్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేద ప్రకాష్ యాదవ్, మహిళా కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ నస్రీన్ పాల్గొన్నారు.

# కల్లెడ గ్రామ మాజీ తాజా ఉపసర్పంచ్ బీజేపీలో చేరిక

జగిత్యాల మే 06 (ప్రజామంటలు):




రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ నల్లేల రామచంద్రం నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల్ రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో అంకతి సాజన్, వినయ్, అభి,శివ సంజయ్, రాజు, వద్లు హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన బిల్లా యాదగిరి



వేలేర్ మే 06 (ప్రజామంటలు):
వేలేర్ మండల కేంద్రంలో, సోమవారం రోజున పోచమ్మ కాలనీలో ఇల్లు లేని నిరుపేద, మూడపు భిక్షపతి గుడిసె కు , ఆసరాగా 3,000 (మూడు వేల రూపాయల) "పరదా" అందించిన, కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు %ఠ% మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి. ఈ కార్యక్రమంలో కనకం రాజయ్య, వెన్నం సంపత్ రెడ్డి,అక్కల శంకర్, రాజయ్య,సదానందం, భిక్షపతి, పిండి సునీల్, పిండి శ్రీకాంత్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎర్రం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జమ్మికుంట మే 06 (ప్రజామంటలు):



కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి గారి 55 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జమ్మికుంట కొత్తపల్లి లోని స్పందన అనాధ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మామిడి పండ్లు, స్వీట్లు, ఎగ్స్, బ్రేడ్లు అరటి పండ్లు పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ గారు మాట్లాడుతూ ఉప ఎన్నికల సమయంలో కొలను హనుమంత రెడ్డి గారు జమ్మికుంట వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం చాలా కష్టపడ్డారు అని అతని సేవలను గుర్తించి ఈ రోజు అన్నగారి జన్మదిన సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జద్,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు నవదీప్ శివ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు అవగాహన సదస్సు

గొల్లపల్లి మే 06 (ప్రజామంటలు):
మల్యాల మండల కేంద్రంలో గొల్లపల్లి, మల్యాల సబ్ డివిజన్ ల పరిధిలోని ఎనిమిది సెక్షన్ ల లో విద్యుత్ సిబ్బంది తో విద్యుత్ ప్రమాదాల నివారణ అవగాహన సదస్సు మల్యాల మండల కేంద్రము లో ఎ.రాజిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో డిఈ రాజిరెడ్డి మాట్లాడుతూ.... విద్యుత్ సిబ్బంది పని చేసేప్పుడు ఏకాగ్రత తో ఉండాలని, విద్యుత్ కి రోజు రోజుకీ పెరుగు తున్న ప్రాముఖ్యత దృష్ట్యా భద్రత కు రాజి పడకుండా వినియోగ దారులకు సేవలందించాలని, విద్యుత్ ప్రమాదాల ఎక్కువగా బలవు తున్నది నిరుపేద కుటుంబానికి చెందిన వారే నని, ఇంటి లో సరైన వైరింగ్ లేక,ఇంటికి దండాలు జిఐ వైర్ తో కట్టి తడి బట్టలు ఆరవేయడం వల్ల, ఎక్కువగా నిర్లక్ష్యంతో జరుగుతున్నాయన్నారు. అలాగే రైతులు మోటార్లకు సరైన ఎర్తింగ్ ఏర్పరారుచుకోవలన్నరు, ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ పోతే విద్యుత్ సిబ్బంది కి సమాచారం అందించ వలెను, అంతే కానీ రైతులు ఎలాంటి ఫ్యూజ్ వేయకూడదని



సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల లైన్ తెగిపోవడం,పోల్లు విరగడం వంటివి జరగవచ్చు కాబట్టి తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సిబ్బంది లైన్ లలో మరమ్మతు లు చేసేప్పుడు ఎర్త్ రాడ్ తప్పకుండా వాడాలని, లైన్స్ మరియు ట్రాన్స్ఫార్మర్ లను క్రమం తప్పకుండా మైంటనన్స్ చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏడిఈ వరుణ్ కుమార్, ఏఈ దివాకర్ రావు, సబ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు పుట్టినరోజు

మెట్ పల్లి మే 06 (ప్రజామంటలు):
మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు సిబ్బందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, కోటగిరి తిరుమల చారి, ఇల్లెందుల వెంకటేశ్వర్లు, ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తేస్తాం

- దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం
- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్





ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరఫున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నర సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ స్క్రీన్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## పుట్టుకలో ఏముంది?



నల్లమల అడవిలో చెట్లపైన పలురకాల పక్షులు నివశిస్తుండేవి.ఓచెట్టుపైన కాకుల జంట గూడుకట్టుకొని ఉండేవి అదేచెట్టు తొర్రలో ఓచిలుకల జంట నివశిస్తు ఉండేవి. ఒకరోజు వేకువనే ఆహారం కొరకు బయలుదేరుతూ కావ్ కావ్ మంటూ ఆపరిసరాలలో నివసించే తమవారిని మేల్కొపసాగాయి కాకుల జంట .

అదే చెట్టులోని చిలుక " అబ్బబ్బ తెల్లవారకముందే ఏమిటి మీ కాకిగోల ఎంగిలి మెతుకులు ఏరుకుతినేవారు ఇంతకంటే గొప్పగా ఎలా జీవిస్తారులే అందుకే ప్రజలు మిమ్మల్ని చీత్కరించుకునేది . మేముచూడు ఎంత అందంగా ఉంటామొ ! దోరమాగిన రుచికరమైన ఫలాలు మాత్రమే తింటాము. చిలకపలుకులు అంటూ అందరు మమ్మల్ని ఆదరిస్తారు మధుర మీనాక్షిఅమ్మవారు చేతిపైన మాబొమ్మను చూసావా అది మావిలువ అసలు మాపేరులోనే రామ నామం ఉంది " అన్నది.

" మిత్రమా ఎంగిలి మెతుకులతోపాటు,పంటచేలో పంటకు హని కలిగించే క్రిమి కీటకాలను తిని రైతన్నకు సహయంచేస్తాం, మనుషులు మమ్మల్ని శని దేవుని వాహనంగా పూజిస్తారు. మనుషులకు కాళ్ళలో ముళ్ళు దిగబడకుండా దారిలో కనిపించిన ముళ్ళ మండలు తెచ్చి గూడు కట్టుకుంటాం.

నీకు ఈపురాణ కథ తెలియదా రావణుడికి భయపడి కాకి రూపాన్ని ధరించిన యముడు కాకులకు గొప్ప వరాలిచ్చాడు. తాను ప్రాణులన్నింటికీ రోగాలను కలిగించేవాడు కనుక, తానే స్వయంగా కాకి రూపాన్ని ధరించినందువల్ల ఆనాటి నుంచి కాకులకు సాధారణంగా రోగాలేవీ రావన్నాడు. అవి చిరాయువులై ఉంటాయని కాకులకు వరమిచ్చాడు యముడు. యమలోకంలో నరక బాధలను భరించేవారి బంధువులు అలా మరణించిన వారికి సమర్పించే పిండాలను కాకులు తిన్నప్పుడే నరక లోకంలోని వారికి తృప్తి కలుగుతుందన్నారు. యముడు స్వయంగా వాయుసాలకు (కాకులకు) ఈ వరారు ఇచ్చినందువల్లనే ఈ నాటికీ పితృకర్మల విషయంలో కాకులకు పిండాలు పెడుతున్నారు, అయినా మావంటి అందవిహీనులు ఉండటం వలనే మీవంటి వారు అందమైనవిగా గుర్తింపు పొందారు.నల్లనైన కోయలయ్య పాటకు ప్రకృతి పరవసించదా! చిరుప్రాణి అయిన తేనెటీగ ఎన్ని వేల సంవత్సరాలు అయినా చెడిపోని తేనె మనకు అందించడంలేదా? ఈలోకంలో అందరూ అదేగాలి,వెలుతురు ఉమ్మడిగా ఆస్వాదిస్తున్నాంకదా ,అయినా ఎంత అందంగా పుట్టాము అన్నది కాదు ఎంత సార్ధకతగా జీవించాము అన్నదే ముఖ్యం "అని తమ ఆహరం వెదుకుతూ కాకుల జంట వెళ్ళి పోయాయి.

సాయంత్రం గూటికి చేరిన కాకుల జంటకు వేటగాడు తమ చెట్టుకింద వేసిన వలలో చిక్కిన చిలుకలు కనిపించాయి. " కాకి మిత్రమా ఆపదలో ఉన్నాం ఆదుకో వేటగాడు వచ్చాడంటే మాజంటను విడదీసి చెరో పంజరలో పెట్టి అమ్మివేస్తాడు ,స్వేఛ్ఛా స్వాతంత్ర్యం కోల్పోయి జీవితాంతము బోనులో జీవించడం నరకం, అందంగా పుట్టడం కూడా ప్రమాదమే అని అనుభవపూర్వకంగా తెలుసుకున్నా " అన్నది చిలుక.

చిలుకలను పంజరంలో బంధించి వేటగాడు బయలుదేరుతుండగా, వందలాది కాకులు మూకఉమ్మడిగా దాడిచేయడంతో భయపడి చిలుక పంజరాలు వదలి పరుగు తీసాడు. పంజరం నుండి బైటపడిన చిలుకలు "బుద్ధివచ్చింది మేము మనుషుల్లా అందం ,అందలం,కులం,మతం, ప్రాతంలకు ప్రాధాన్యత ఇవ్వకుండా సమానత్వం కలిగి ఐక్యంగా జీవిద్దాం ! "అన్నది చిలుక.

తొలుత ఆకులు కట్టుకు తిరిగిన మనుషులు నేడు నాగరీకుడుగా మారి గ్రహంతరాన్వేషణ చేసే స్థాయికి ఎదిగికూడా నేడు కులం,మతం ,ప్రాంతం అంటూ గిరిగీసుకుని ఐక్యతాలోపంతో జీవించడం తెలివితక్కువతనం. ప్రాణపాయస్థితిలో వైద్యం చేసే వైద్యుడు కులమేది? అవసరానికి రక్తమిచ్చి ఆదుకున్న దాత కులమేది? బంగారం నాణ్యత 'రుద్ది 'చూడాలి మనిషి నాణ్యతఅతని' బుద్ధి' చూడాలి " అన్నది కాకి.

బెల్లంకొండ నాగేశ్వరరావు.
చెన్నయ్, 9884429899..

# పరస్పర విమర్శలకే నేతల ప్రాధాన్యం

ఎన్నికల్లో అన్ని అంశాలు పక్కకు పోతున్నాయి. దూషణల పర్వం విపరీతంగా ముందుకు పోతోంది. ఎంత ఎక్కువగా దూషిస్తే అంతగా పాపులారిటీ అన్న పంథాలో పార్టీలు, వాటి నేతలుముందుకు సాగుతున్నారు. రాజకీయాల్లో ఇలాంటి అవాంఛనీయ వ్యవహారాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రధాని మోడీ సైతం ఇదే పంథాలు సాగుతున్నారు. ఎపిలో జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పరస్పర దూషణలు చేసుకోవడంతోనే ప్రచారాన్ని హైటెల్ చేస్తున్నారు. తెలంగాణలో కూడా ఇదే తరహా పరిస్థితి ఉంది. అధికార కాంగ్రెస్, విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పదేపదే విమర్వలతో కాలం గడుపుతున్నారు. సవాళ్లు విసరుతున్నారు. నిజానికి ప్రజలకు ఇవన్నీ అవసరం లేదు. ఏం చేస్తారో చెప్పాలి. ఏం చేశామో చెప్పాలి. ఎపినే తీసుకుంటే..రాష్ట్ర విభజన తరువాత 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం మిగిలిన అంశాలను విస్మరించి కేవలం రాజధాని భూముల సమీకరణ, సింగపూర్ నమూనా తదితర అంశాలకే పరిమితమైంది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఆలోచనలు చేయలేదు. 2019-2024 మధ్య పాలించిన వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం 'బటన్ నొక్కుడు' పరిమితమై మిగిలిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేసింది. మౌలిక వసతులలో భాగంగా కనీసం రోడ్ల నిర్మాణం కూడ చేయలేదు. టిడిపి-జనసేన కూటమి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అభివృద్ధికి అవసరమైన అంశాలను తాము విస్మరించిన తీరును ప్రజలు గుర్తించకుండా ఉండటానికే ఎన్నికల ప్రచారంలో పరస్పర దూషణలు, వ్యక్తిగత దూషణలు చేసుకుంటున్నాయి. అభివృద్ధి అంశాలను ప్రస్తావించ కుండా కేవలం సంక్షేమ అంశాలకే పరిమితమైనారు. అభివృద్ధి- సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే ఉద్దేశం మూడు ప్రాంతీయ పార్టీలకు లేకపోగా, మూడు పార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి అంటకాగటంపైనే దృష్టి సారించారు. మోడీ ముందు మోకరిల్లే రాజీకాయలకు పరిమితం అయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి స్పష్టమైన విధానాలు ప్రకటించలేక పోతున్నారు. మూడు ప్రాంతీయ పార్టీలు విస్మరించిన అంశాలపై వాటిని నిలదీయాల్సిన అవసరముంది.సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షల నుంచి ఉద్భవించి, తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడతాయి. తెలుగుదేశం పార్టీ 1982లో 'ఆంధ్రుల ఆత్మగౌరవం' నినాదంతో ఏర్పడింది. ఉమ్మడి ఎపిలో పార్టీ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జీవితాంతం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన అందించారు. కానీ పదవీచ్యుడుతు కావడంతో ఆయన ప్రతిభ పోయింది. చంద్రబాబు హయాంలో కొంత అభివృద్ధి సాగింది. కానీ జగన్ పాలనలో విడివడ్డ ఎపి అప్పులకుప్పగా మారింది. తెలంగాణలో కెసిఆర్ అభివృద్ధి ముసుగేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసింది. 1980వ దశకంలో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వానగల కేందప్రభుత్వ ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా ఎన్.టి.రామారావు, జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, మొదలగు నాయకులు సమావేశాలు జరిపి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో మార్పు తెచ్చి, రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా సర్కారియా కమిషన్‌ను నియమించిన సంగతి తెలిసిందే. మోడీ అధికారంలోకి వచ్చాక నీతి ఆయోగ్ ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘాన్ని తొలగించారు. కానీ రాష్ట్రాలకు చేయూతనిచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇకపోతే తాజా ఎన్నికల్లో కూడా అభివృద్ధి నినాదం వెనక్కి పోయింది. మూడు ప్రాంతీయ పార్టీల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించాయి. గత పదేళ్లుగా ప్రత్యేక హోదా, విభజన చట్ట హామీల అమలు, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ, పోలవరం నిర్మాణం మొదలగు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి, పోరాడి హక్కులను సాధించుకోవడానికి బదులు కేంద్రానికి సాగిలబడ్డాయి. భావితరాలకు అన్యాయం చేసేవిధంగా మూడు ప్రాంతీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలలో ఈ అంశాలు కనిపించలేదు. ప్రత్యేక హోదా గురించి మూడు ప్రాంతీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలలో చేర్చలేదు.ప్రత్యేక హోదా వలన రాష్ట్రంలో పారిశ్రామిక రాయితీలు, పన్ను రాయితీలు లభించి పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ప్రత్యేక హోదా కోసం గత దశాబ్ద కాలంలో అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ వాటిని అణచివేయడానికే ప్రయత్నిం చారు. ఒక్కసారి కూడా ప్రత్యేక హోదాపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించటానికి ప్రయత్నించలేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలలో ప్రత్యేక హోదాను విస్మరించటం శోచనీయం.త దశాబ్ద కాలంలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగలేదు. మూడు ప్రాంతీయ పార్టీలకు పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పనపై స్పష్టమైన దృక్పథం లేదు. రాష్ట్రంలో ఐ.టి రంగం, ఫార్మా రంగం, టెక్స్‌టైల్స్, వ్యవసాయాధారిత పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. విశాఖ పట్నం తో పాటు తిరుపతి, అనంతపురం, ప్రకాశం జిల్లాలో దొనకొండ, గన్నవరం తదితర ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. నిరుద్యోగులకు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా వున్న ఉద్యోగాలతో పాటు, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించాలి. పెద్ద సంఖ్యలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలి. అనేక రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో సిపిఎస్ రద్దు గురించి 2014-19 మధ్య తెలుగుదేశం, 2019-2024 మధ్య వైఎస్ఆర్ ప్రభుత్వం మాట తప్పాయి. ఇప్పుడు ఎన్నికల మ్యానిఫెస్టోలలో సిపిఎస్ గురించి చర్చిస్తామని చెప్పారు తప్పితే రద్దు చేస్తామని మూడు పార్టీలూ పేర్కొనలేదు. ఇక తెలంగాణలో ఇదే పరిస్తితి నెలకొంది. పరస్పర విమర్వలు చేసుకోవడంతోనే కాలం గడిపేస్తున్నారు. ఈ క్రమంలోప్రజలే దీనిని గుర్తించి ఓటేయాలి. చైతన్యం ప్రదర్శించాలి.

# అపార అనుభవశాలి దామోదరం సంజీవయ్య

### మే 7... దామోదరం సంజీవయ్య వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య. ముఖ్యమంత్రిగా దిగిపోయిన మర్నాడే తన భార్యను వెంట బెట్టుకుని సినిమాకున్నడచి వెళ్లడాన్ని బట్టి ఆయన అసామాన్య వ్యక్తిత్వం స్పష్టం అవుతుంది.

దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు.

దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 - మే 7,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు.



1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత, సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా, 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా, కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు.

సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు.

లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహా లక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు.

## ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్రాన్ని శాసిస్తాం

నెహ్రూ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. నేను కూడా హిందువునే.. నేను హిందువును కాదని కాదు.. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యావత్ ప్రజల ఆత్మబంధువు కేసీఆర్ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఏ ఒక్క వర్గానికో కాదు.. తెలంగాణలో ఉన్న ప్రజలందరూ బాగుపడాలి.. అన్ని వర్గాలు మంచిగా ఉండాలని కేసీఆర్ అన్నారు. మీ అందరికీ నేను చెప్పేది ఒక్కటే.. యువకులు ఆవేశంలో ఓటు వేయకుండా ప్రజాస్వామ్య పరిణితితో, విజ్ఞతతలో ఆలోచించి ఓటు వేయాలి. ఈ రాష్ట్ర భవిష్యత్ ఎవరి చేతిలో ఉంటే బాగుంటుందో అని కూలంకషంగా చర్చించి, ఓటు వేయాలి. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి. నేను కూడా హిందువునే. నేను హిందువును కాదని కాదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యావత్ ప్రజల ఆత్మబంధువు కేసీఆర్. ఏ ఒక్క వర్గానికో కాదు.. తెలంగాణలో ఉన్న ప్రజలందరూ బాగుపడాలి. అన్ని వర్గాలు మంచిగా ఉండాలి. హిందూ ? ముస్లిం భాయ్ భాయ్ ఉండాలి. అందరం కలిసి బతకాలి. దాంట్లోనే గొప్పతనం, దాంట్లోనే బలం ఉంటది. కానీ ప్రజలను విడదీసేలా మతవిద్వేషాలు రెచ్చగొడితే లాభం ఉండదు. మీ ఎంపీ నోరు తెరిస్తే ఎటువంటి మాటలు ఉంటాయో, గందరగోళం ఉంటదో తెలుసు. అన్ని విషయాల్లో మోదీని వ్యతిరేకించిన కాబట్టి నా బిడ్డ కవితను కూడా అరెస్టు చేసి జైల్లో పెట్టారు.

# నేడే మూడవదశలో 94 సీట్లకు 12 రాష్ట్రాలలో పోలింగ్



జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ విడివిడిగా పోటీ చేయడంతో, 156 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొన్న బిజేపి, ఈ సారి ఇండియా కూటమిలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ కలిసి పోటీ చేయడం, సూరత్ లోకసభ స్థానంలో అడికారులతో కుమ్ముకక్కై, కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరించడం, పార్టీలోని వ్యతిరేకతలతో కలిసి ప్రజలలో కొంత వ్యతిరేకత కూడగట్టుకొందని అనుకొంటున్నారు. గత ఎన్నికల్లో అన్నీ స్థానాలు గెలుచుకొన్న బిజేపి, ఈ సారి కనీసం 4, 5 స్థానాలలో ఒడిపోవచ్చని భావిస్తున్నారు.

మహారాష్ట్రలోని 48 లోక్‌సభ స్థానాల్లో 11 స్థానాలకు 3 వ దశలో మంగళవారం పోలింగ్ జరగనుంది. ఇందులో, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, శారథ్ పవార్ కు దూరమైన మేనల్లుడు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్‌తో పోటీ పడుతున్న బారామతిలో భారీ పోరు సాగుతోంది.

మూడో దశలో బారామతి, రాయగఢ్, ఉస్మానాబాద్, లాతూర్, షోలాపూర్, మాఢా, సాంగ్లీ, సతారా, రత్నగిరి-సింధుదుర్గ్, కొల్హాపూర్, హత్కనంగలేలో పోలింగ్ జరగనుంది. కొల్హాపూర్‌లో కాంగ్రెస్‌కు చెందిన రాజవంశీయులు షాహూ ఛత్రపతి మరియు సతారాలో బిజెపికి చెందిన ఉదయన్‌రాజే భోసలే, రత్నగిరి-సింధుదుర్గ్‌లో కేంద్ర మంత్రి నారాయణ్ రాణే ప్రముఖ పోటీదారులు. వీరందరి భవితవ్యం ఈ దశలో తెలిపోనుంది.

బీహార్ లోని 5 స్థానాలకు కూడా ఈ దశలోనే పోలింగ్ జరుగుతుంది. ఇందులో జెడి యు 3, బిజేపి ఒకటి, ఎల్ జే పి ఒక స్థానంలో పోటీ పడగా, ఆర్జేడి 3, వి ఐ పి , సిపిఐ ఎం ఒక్కో స్థానంలో పోటీ చేస్తున్నాయి.

ఛత్తీస్ ఘఢ్ లో మిగిలిన 7 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. అదివాసిల ప్రభావం ఉన్న ఈ సీట్లలో బిజేపి తన ప్రభావాన్ని నిలుపుకోవడానికి నిరంతరం కృషి చేస్తుంది. మొత్తానికి గత ఎన్నికల్లో అత్యాదిక స్థానాలు గెలుచుకొన్న బిజేపి, ఈ సారి ఈ 94 సీట్లలో ఎన్నిటిని నిలబెట్టుకొంటుందో చూడాలి.

# మచ్చలేని మనిషి కొప్పుల



**ఆపదలో ఉన్నవారు ' అన్నా అంటే నేనున్నానని'**

**ధైర్యం చెప్పే నాయకుడు మా నాన్న ఈశ్వర్**

**15 సంవత్సరాలుగా ప్రజల కోసం ఆరాటపడుతున్న కొప్పుల ఈశ్వర్**

**మాజీ మంత్రి ఈశ్వర్ కూతురు 'నందిని'**

జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 06 (ప్రజామంటలు):

బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా నామాపూర్, పెగడపల్లి గ్రామలలో ఈశ్వర్ కూతురు నందిని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.... గ్రామానికి మా నాన్న చేసిన అభివృద్ధి, ఆపదలో ఉన్నవారు అన్న అంటే నేనున్నానని ధైర్యం చెప్పే నాయకుడు, మచ్చలేని మనిషిగా గత 15 సంవత్సరాలుగా మీకోసం ఆరాటపడుతూ,ప్రజా శ్రేయస్సు తనకు ముఖ్యమని మీలో ఒకడిగా ఉంటూ, మీకోసం పనిచేసే నాయకుడికి ఓటు వేయాల్సిందిగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ హోదాలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# భాజపాలో చేరిన ఎల్కతుర్తి మండల వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎం.పి.టి.సి., వార్డు మెంబర్లు



ఎల్కతుర్తి మే 06 మే 06 (ప్రజామంటలు):

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ బండి సంజయ్ అన్న సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన మండలంలోని తాజా మాజీ సర్పంచులు ఆరెపల్లి గ్రామ మాజీ సర్పంచి, బూర్గుల రామారావు, ఎల్కతుర్తి గ్రామ మాజీ సర్పంచి, నిరంజన్ రెడ్డి, చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచి కుడుతాడి అనిత-రాజు, గోపాలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రావు, పెంచికలపేట గ్రామ మాజీ సర్పంచ్ సమాల జమున-సురేష్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చిట్టిబాబు, వల్భాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంబాల మమత-ప్రతాప్, గుంటూరుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సూదిరెడ్డి అశోకా, దామెర గ్రామ మాజీ ఎం.పి.టి.సి. కొమ్మిడి లచ్చిరెడ్డి, ఆరెకుల సంగం జిల్లా కార్యదర్శి అంబిరు శ్రీనివాస్ దామెర, దామెర గ్రామ టి.ఆర్.ఎస్. యూత్ అధ్యక్షుడు సంగ రమేష్, దామెర గ్రామ మాజీ వార్డు సభ్యులు అవుల రాజు, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, నాయకులు జనగాణి కిష్టయ్య, పల్లెపాటి మధుకర్, చిదురాల వెంకటేష్, ఆరేపల్లి వినోద్, మంతుర్తి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈశ్వరమ్మ డే ఉత్సవాలు

జగిత్యాల మే 06 (ప్రజామంటలు):

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి మాతృమూర్తి అయిన "ఈశ్వరమ్మ" వర్ధంతి (మే 6వ తేది) ని పురస్కరించుకొని సాయినాథుని దివ్య అనుగ్రహ ఆశీస్సులతో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 5.00 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తనలి 160 మంది పేద నారాయణులకు "చెప్పుల పంపిణీ , పులిహోర మరియు స్వీట్ ప్రసాద పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు". బస్టాండ్ లోని చలివేంద్రం వద్ద "మజ్జిగ పంపిణీ" చేశారు. మండుటెండలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి "తలటోపీల (కాప్స్) పంపిణీ" చేశారు. అలాగే సాయంత్రం 6.15 గంటలకు ప్రత్యేక భజన. సమ్మర్ క్యాంపు లో డ్రాయింగ్ కాంపిటీషన్, క్విజ్ ,



ఉపన్యాస మరియు తదితర పోటీలలో గెలిచిన బాలవికాస్ పిల్లలకు బహుమతుల అందచేత సాయంత్రం 7.00 గంటలకు "మాతృ పూజ (మాతృ వందనం)" లో భాగంగా "మాతృ మూర్తులకు వారి పిల్లలచే పాదపూజ కార్యక్రమం", తదనంతరం స్వామి వారికి హారతి మరియు అల్పాహార ప్రసాదం ఉంటుందని తెలపడం జరిగింది. అన్ని కార్యక్రమాలలో పాల్గొంటున్న మరియు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమాలలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్, తాటిపర్తి దశరథ రెడ్డి, రాచకొండ విద్యాధర్, వంగల లక్ష్మీనారాయణ, మామిడాల చంద్రయ్య, ఠాకూర్ నారాయణ్ సింగ్, జిల్లా సుధాకర్, మరియు మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ, బట్టు శ్రీలత, గుండ అర్చన, అర్వపేల్లి వీణ, బట్టు పద్మ, జైశెట్టి విజయ, పూటూరి భాగ్యలక్ష్మి, కోటగిరి అరుణ, సామ రజిత, సుపద, అరుణశ్రీ, వందన, లక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దూడ జీవన్ గౌరవ అధ్యక్షులుగా చిర్ర సత్యం

**వర్కింగ్ ప్రెసిడెంట్ గా నక్క చంద్రమౌళి**



బుగ్గారం మే 06 (ప్రజామంటలు):

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దూడ జీవన్ (ప్రజా పక్షం విలేఖరి) సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల విలేఖరులు సోమవారం మండల కేంద్రంలో సమావేశం అయ్యారు. ఇట్టి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి తగు నిర్ణయాలు చేపట్టారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దూడ జీవన్, గౌరవ అధ్యక్షులుగా చిర్ర సత్యం, కార్య నిర్వహణ అధ్యక్షులుగా నక్క చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా బత్తిని తిరుపతి, ప్రధాన కార్యదర్శి గా జైశెట్టి రాకేష్, కోశాధికారిగా దొంతమల్లు సురేష్, కార్యదర్శిగా నక్క శంకర్, సంయుక్త కార్యదర్శి గా కల్లెం నగేష్, కార్యవర్గ సభ్యులుగా, చుక్క విశాల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా పైడి మారుతి, ఏలేశ్వరం గౌరి శంకర్ లను ఏకాభిప్రాయంతో నియామకం చేశారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి పాటు పాడుతా:**
**ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు దూడ జీవన్**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంక్షేమానికి పాటు పడతానని బుగ్గారం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు దూడ జీవన్ అన్నారు. నూతన కమిటి ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టబద్దంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, జర్నలిస్టుల రక్షణ కోసం సంఘాలకతీతంగా, రాజకీయాల కతీతంగా అందరితో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను, అవసరాలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధుల ద్వారా, అధికారుల ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. సంఘం ద్వారా ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తూ,, సంఘం పటిష్ఠతకు పోరాడుతానని తెలిపారు.



నిజామాబాద్ కాంగ్రెస్ ఎం. పి. అభ్యర్థి టి. జీవన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించండి అని ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్లు ఎలిగేటి నర్సయ్య, గాజుల నగేష్, కాంగ్రెస్ నాయకులు అడువాల శ్రీనివాస్, బోగ సత్యనారాయణ, నట శేఖర్, తదితరులు

# బండి సంజయ్ గెలిస్తే సామాన్యుడు గెలిచినట్లే

## సంజయ్ పోరాటాలను, నాయకత్వాన్ని కొనియాడిన అన్నామలై

జమ్మికుంట మే 06 (ప్రజామంటలు):

ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుండెలో బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక స్థానం ఉందని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ అన్నామలై అన్నారు. దక్షిణ భారత దేశంలో బీజేపీని బలోపేతం చేసేందుకు బండి సంజయ్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారని చెప్పారు. బండి సంజయ్ చేసిన పోరాటాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే తమిళనాడులో తాను పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి లాఠీలు, కేసులకు భయపడకుండా జైలుకు వెళ్లిన చరిత్ర సంజయ్ కే సొంతమన్నారు. బండి సంజయ్ గెలిస్తే సామాన్యుడు గెలిచినట్లేనన్నారు. మొత్తం పోలైన ఓట్లలో 60 శాతం ఓట్లు బండి సంజయ్ కే పడేలా ఇంటింటికీ తిరిగి గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో జరిగిన బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనానికి బండి సంజయ్ తోపాటు తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాపరామక్రిష్ణ తదితరులు హాజరైన ఈ సమావేశంలో అన్నామలై ప్రసంగం అద్భుతంగా సాగింది. అన్నామలై ప్రసంగిస్తున్నంత సేపు చప్పట్లు, ఈలలతో యువత కేరింతలు కొట్టారు. ముఖ్యంగా బండి సంజయ్ పోరాటాలను, పార్టీ బలోపేతానికి చేసిన సేవలను, పాదయాత్ర చేసిన తీరును వివరిస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ ఆసక్తి విన్నారు. బండి అభిమానులు ఆనందభాష్పాలు రాల్చారు.. ఈ సందర్భంగా అన్నామలై ఏమన్నారంటే...

**అన్నామలై అందరికీ నమస్కారం..**

అందమైన తెలుగు భాషను మాట్లాడలేకపోతున్నందుకు క్షమించాలి. బండి సంజయ్ అద్భుతమైన నాయకుడు. ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతున్నడు. పోరాట యోధుడు. బండి సంజయ్ తెలంగాణకే కాదు.. దక్షిన భారతదేశానికి నాయకుడిని అందించారు. బండి సంజయ్ పాదయాత్ర స్ఫూర్తితోనే నేను తమిళనాడులో పాదయాత్ర చేసిన. నాకు ఏ నాయకుడు అధ్యక్షహోదాలో ఉంటూ అరెస్ట్ కాలేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి చేస్తే.. దానిపై పోరాడినందుకు అనేకసార్లు అరెస్టయిన నాయకుడు బండి సంజయ్. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. ఆయన దక్షిణ భారత దేశంలో పార్టీని బలోపేతం చేస్తారనే నమ్మకం ఉంది.

బండి సంజయ్ యూత్ ఐకాన్. యువత ఆలోచనలను, ఆవేశాన్ని, కుటుంబ పాలన అవినీతి పోరును ప్రదర్శిస్తున్నారు. అందుకే బండి సంజయ్ చారిత్రాత్మక విజయాన్ని కరీంనగర్ ప్రజలు అందించబోతున్నారనే నమ్మకం ఉంది. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో ఓట్లు దండుకుని గద్దె నెక్కాక వాటిని పూర్తిగా విస్మరించింది. మహిళలకు రూ.2500లు ఇవ్వనేలేదు. రూ.4 వేల పెన్షన్ ఇవ్వనేలేదు. రూ.5 లక్షల విద్యార్థి భరోసా కార్డు ఇవ్వనేలేదు. రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కులీలకు రూ.12 వేలు ఇవ్వనేలేదు. ఇంటి జాగా, రూ.5 లక్షల సాయం చేయనేలేదు%ఔ% అబద్దాలనే పునాదులపైనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గుజరాత్ తో తెలంగాణ పోటీ అంటున్న రేవంత్ రెడ్డి%ఔ% గుజరాత్ లో సబర్మతి నదిని ఏ విధంగా ప్రక్షాళన చేశారో%ఔ% మూసీ నదిని మీరెందుకు ప్రక్షాళన చేయలేదు%ఔ% తమిళనాడులో పంట నష్టపోతే పరిహారం అందిస్తాం... మరి తెలంగాణలోఎందుకు ఇవ్వడం లేదు. కిసాన్ సమ్మాన్ నిధిని యూజ్ లెస్ స్కీంగా కేసీఆర్ తీసిపారేశారు...కానీ రైతులకు మాత్రం మెరుగైన సాయం ఎందుకు చేయలేకపోయారు?

బండి సంజయ్ అన్న నాయకత్వంలో పోరాటాలే కాదు.. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు కూడా తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. ఈ దేశంలో రైతుల, యువత, మహిళల, విద్యార్థుల వ్యతిరేకి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమే. కరీంనగర్ లో 47 సెం.మీల వేడి. అసలే కరీంనగర్ లో ఎండ వేడి. బండి సంజయ్ అన్న పోరాటంతో హీట్ డబులైంది... ఇకపై మీరంతా ఒక్కొక్క యువ మోర్చా నాయకుడు.. 100 మంది బీజేపీయేతర ఇండ్లకు వెళ్లాలి. వారిని ఒప్పించాలి. సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రకు నేను రెండుసార్లు వచ్చారు. విపరీతమైన ఎండలో, చెమట చిందుస్తూ చిరునవ్వు నవ్వుతూ తనవద్దకు పోటీలు పడుతూ వస్తున్న వాళ్లకు సెల్ఫీలిస్తూ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేశారు.

బండి సంజయ్ కు 60 శాతం ఓట్లు రావాలి... మిగిలిన పార్టీలకు 40 శాతం పార్టీలు పడాలి. ఎందుకంటే బండి సంజయ్ ను అడుగడుగునా అవమానించారు. ప్రజా సమస్యలపై పోరాడితే అరెస్టులు చేశారు. జైలుకు వెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ తో కుటుంబాన్ని ఇబ్బంది పడ్డారు. మోదీ కోసం 5 రోజులు కష్టపడండి... మోదీ మీకోసం 5 ఏళ్లు కష్టపడి సేవ చేస్తారు. బండి సంజయన్న... మేం కరీంనగర్ చూసుకుంటాం... మీరు రాష్ట్రమంతా తిరగండి. ఊరూరు తిరిగి బీజేపీని గెలిపించండి.



**బండి సంజయ్ ఏమన్నారంటే...**

భారతదేశ సింగమలై మన అన్నామలై. అత్యున్నతమైన ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి బీజేపీలో చేరి ప్రజాసమస్యలపై యుద్ధం చేస్తున్న నేత అన్నామలై.

మేం పువ్వు గుర్తుపై ఓటేయాలని తిరుగుతుంటే సీ ఎం రేవంత్ రెడ్డి మాత్రం గాడిద గుడ్డు గుర్తు పట్టుకుని తిరుగుతున్నరు. కాబట్టి కాంగ్రెస్ కు ఓటేయాలనుకునే వాళ్లు బ్యాలెట్ లో గాడిద గుడ్డు గుర్తు ఉంటేనే ఓటేయండి.

మోదీపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ నాయకులను చూసి జనం నవ్వుకుంటున్నరు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా కాంగ్రెస్ గ్రాఫ్ పెరగడం లేదు. కరీంనగర్ లో ఆ పార్టీ 3వ స్థానంలో ఉంది.

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసింది. మహిళలకు రూ.2500లు ఇవ్వలేదు. రూ.4 వేల పెన్షన్ ఇవ్వలేదు. రూ.5 లక్షల విద్యార్థి భరోసా కార్డు ఇవ్వలే. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇవ్వలేదు. ఇంటి జాగా, రూ.5 లక్షల సాయం చేయలేదు%ఔ% ఇవేమీ ఇవ్వనందున జనం తిడుతుంటే.. చర్చను దారి మళ్లించేందుకే రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు గుర్తు పేరుతో చర్చను పక్కదారి పట్టించారు. ధరల పెరుగుదల గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలారా%ఔ% యూపీఏ 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్ల స్కాంలకు పాల్పడింది. 2జీ, బొగ్గు, సహారాసహా గాలి, నీటితోసహా అన్ని రకాల స్కాంలకు పాల్పడింది. వీళ్లా ధరల పెరుగుదల గురించి మాట్లాడేది?

కరీంనగర్ లో బీజేపీ గెలవాలి. దేశంలో మళ్లీ మోదీ ప్రధాని కావాలి. మాకు దేశం ముఖ్యం. ఈ దేశం రక్షించబడ్డాలంటే ఏకైక నాయకుడు మోదీ మాత్రమే. కాంగ్రెస్ పార్టీకి కెప్టెన్ (ప్రధాని అభ్యర్థి) లేరు. పేదల గురించి ఆలోచించడం లేదు.



## జగిత్యాల జిల్లాలో భానుడి ప్రతాపం 47.1
### లాక్ డౌన్ ను తలపిస్తున్న రోడ్లు

జగిత్యాల మే 06 (ప్రజామంటలు):
జిల్లాలో భానుడి ప్రతాపం. రికార్డ్ స్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు ఉదయం 10 గంటలకే లాక్ డౌన్ ను తలపిస్తూ రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ వేసవి సీజన్లో తొలిసారిగా జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్ లో 47.1 డిగ్రీల సెల్సియస్, ఇబ్రహీంపట్నం మండలం గోధూరు లో 46.8, రాయికల్ మండలం అల్లిపూర్ లో 46.1, ధర్మపురి మం. బుర్దేష్ పల్లి లో 45.1, బీర్పూర్ మండలం కొల్వాయి లో 46.1 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి కి మద్దతుగా గడపగడప కు ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగిత్యాల కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న, ఇతర కాంగ్రెస్ నాయకులు.



## మల్కాజ్ గిరి లోక్ సభ ఎన్నికల బరిలో దోశెల వ్యాపారి చిరిపిరెడ్డి రమేశ్

హైదారాబాద్ మే 06 (ప్రజామంటలు):
అన్ని లైసెన్సులు, పర్మిషన్లు ఉన్నా తన వ్యాపారాన్ని అధికారులు మూసివేయడంతో రోడ్డు మీద దోశెలు వేసుకొనే చిరు వ్యాపారికి కోపం వచ్చింది. గత నెలన్నర రోజుల్లో దాదాపు వెయ్యి మందికి ఇలాంటి పరిస్థితి ఎదురవడంతో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి తన వాళ్లకు అండగా నిలవాలి అనుకున్నాడు. దేశంలోనే అతి పెద్ద లోక్ సభ స్థానం మల్కాజ్ గిరి నుంచి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి చిరిపిరెడ్డి రమేశ్.

# ప్రచారంలో దూసుకెళ్తున్న హస్తం
### మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్



జమ్మికుంట మే 06 (ప్రజామంటలు):
మండలంలోని మడిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు దీనిలో భాగంగా గ్రామంలోని పాలు షాపులను సందర్శించి కుల వృత్తులను గౌరవించే రకంగా సెలూన్ షాపులో కటింగ్ చేస్తూ ప్రచారం చేస్తూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల కోసం 6 గ్యారంటీలు తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అందిస్తూ బీదరికాన్ని పారద్రోలే లక్ష్యంతో పని చేస్తున్నారని, మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుపై నిలబడుతున్న వెలిచాల రాజేందర్ రావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఓటు వేసి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులుఎగ్గెటి సదానందం, కస్తూరి రాములు, చెన్నవేన రమేష్, ఉప్పుల సాంబశివరెడ్డి, పల్లకొండ సమ్మయ్య, నాగపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం
### గ్రామశాఖ అధ్యక్షులు మ్యాదరి నరేందర్



ఇల్లందకుంట మే 06 (ప్రజామంటలు):
మల్యాల గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారి కి మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం చేసి ఓటర్ల ను ఓటు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మల్యాల గ్రామశాఖ అధ్యక్షులు మ్యాదరి నరేందర్, ఉపాధ్యక్షులు పైడిపెల్లి వీరాస్వామి, పి.ఏ.సి.ఎస్. వైస్ చైర్మన్ ఉడుత వీరాస్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ తాడేం సతీష్, పాల కోంరయ్య, తాడేం విష్ణు, యుత్ నాయకులు పాల్గొన్నారు.



## బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కాంగ్రెస్‌లో చేరిక

ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలంలోని బిజెపిలో ఉన్న కొంతమంది కార్యకర్తలతో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన హుస్నాబాద్ బీజేపీ ఇంచార్జ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి , ఇతర ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏఐసిసి ఇంఛార్జి సెక్రటరీ రోహిత్ చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






జమ్మికుంటలో ఓటర్లకు విద్వేష విభజన నియంత్రుత్వ అప్రజాస్వామిక రాజకీయాలు చేస్తున్న వారిని ఓడించాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి అవగాహన కల్పించారు. పాల్గొన్న డా. తిరుపతయ్య, సమ్మెట అచ్యుత్, ప్రశాంత్, ఏసు బాబు, తదితరులు

## అనుక్షణం ప్రజల కోసం తపించే నాయకుడు కొప్పుల ఈశ్వర్
### పెద్దపల్లి ఎంపీ గా గెలిపిద్దాం: కొప్పుల స్నేహలత



జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 06 (ప్రజామంటలు):
వెల్గటూర్ మండలం కుమ్మరి పల్లె, స్తంభంపెల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో ప్రచారం నిర్వహించిన కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత, ఈసందర్భంగా స్నేహలత మాట్లాడుతూ.... మూడు గ్రామాల అభివృద్ధికి కొప్పుల ఈశ్వర్ ఎంతో పాటు పడ్డారని, ఒక కార్మిక నాయకుని గా ప్రతి కూలి కష్టం తెలిసిన నాయకుడు, ఏ అర్ధరాత్రి ఫోన్ చేసి ఆపద ఉంది అంటే అనుక్షణం స్పందిస్తూ మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకున్న కుటుంబం మాది అని, ఇప్పటికి ఎప్పటికి మీ వెంటే నడిచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని, మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గా మీ ముందుకు వచ్చిన మీ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లురి రాంచంద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,ఎంపీపీ కునమల్ల లక్ష్మీ, పత్తిపాక వెంకటేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్, మూగల సత్యం, మాజీ సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్, కుశనపెల్లి రాజమణి, బిఆర్ యస్ నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ పై హత్యాయత్నం చేసిన నిందితుడిని శిక్షించాలి
### గాంధీ టీజీజీడీఏ యూనిట్ డిమాండ్

సికింద్రాబాద్ మే 06 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ శ్రవణ్ ను సజీవ దహనానికి యత్నం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) గాంధీ యూనిట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పోలీసులు ఘటన స్థలంలో ఉన్నప్పటికీ దుండగులు వైద్యుడి మీద దాడికి ప్రయత్నం చేయడం, అడ్డు అదుపు లేకుండా ప్రవర్తించడం వారి పైశాచిక ప్రవర్తనకు నిదర్శనమన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని, వారిని కఠినంగా శిక్షించాలని టీజీజీడీఏ గాంధీ యూనిట్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. టీజీజీడీఏ గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ డా. జే. భూపేందర్ సింగ్ రాథోడ్, సెక్రటరీ డా. పి. అబ్బయ్య, ట్రెజరర్ డా. జి. రవి, జీసీ మెంబర్ డా. ఆవుల మురళీధర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ
### కరీంనగర్ ఎం.పి. గా వెలిశాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించండి



ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో జోరందుకున్న కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గెలుపుకై వారి కుటుంబ సభ్యులు సూరారం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నటువంటి కూలీల వద్దకు వెలిశాల రాజేందర్ రావు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వెలిచాల రాజేందర్ కుటుంబ సభ్యులు ఉపాధి హామీ కులీలను వేడుకున్నారు. కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ అనే విధంగా ప్రజలకు వివరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఏ వాగ్దానాలైతే కాంగ్రెస్ ఇచ్చిందో 6 గ్యారంటీలు అందులో 5 గ్యారెంటీలను అమలు చేశామని ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల విద్యుత్తును అందిస్తున్నామని ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలు ప్రతి కుటుంబానికి మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సౌకర్యం కల్పించింది మరో గ్యారంటీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రైతులు తీసుకున్నటువంటి రుణాల గాను రెండు లక్షల రూపాయలు ఏకకాలంలోనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చామని ఇచ్చిన మాట కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించి కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుకుందామని అదే విధంగా దేశంలో మత విధ్వంశాలకు తెరలేపుతున్న బిజెపిని అంతర్గతంగా ఒప్పందంలో నడుస్తున్న బిఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడించి దేశానికి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పరుచుకుందామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రావు, భాస్కర్ బాబురావు, బక్క రవి ప్రకాష్, తిరుమల్ రావు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్

ఎల్కతుర్తి మే 06 (ప్రజామంటలు):
హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం.. దామెర గ్రామంలో సాతూర శంకర్ తండ్రి, చింతల పల్లి గ్రామంలో మహమ్మద్ పాషా వలిపాష తండ్రి పక్కిర్ మహమ్మద్ లొల్లెటి రమేష్ గోపాల్ పూర్ గ్రామంలో బుర్ర రాజేష్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించడం జరిగింది. అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు,వారి వెంట ఎల్కతుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పిట్టల మహేందర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారి వెంట ఉన్నారు.





## పలువురు పోలీస్ అధికారుల బదిలీ

## అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై వేటు

అనంతపురం,మే6 (ప్రజా మంటలు): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాలోని పలువురు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు కొనసాగుతోంది. ఇటీవల ఎస్పీ అన్బురాజన్‌ను బదిలీ చేసిన ఈసీ.. తాజాగా అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డిపై వేటు వేసింది. తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు ఎన్నికల బాధ్యతలు అప్పగించొద్దని ఉన్నతాధికారులను ఆదేశించింది. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్షాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. వైకాపాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అన్బురాజన్‌ను ఈసీ బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో అమిత్ బర్దర్‌ను నియమించింది. మరోవైపు అనంతపురం అర్బన్ డీఎస్పీగా టి.వి.వి ప్రతాప్ కుమార్‌ను, రాయచోటి డీఎస్పీగా రామచంద్రరావును నియమిస్తూ ఎన్నికల సంఘం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎపి కొత్త డిజిపిగా హరీష్ గుప్తా

## తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం






అమరావతి,మే 6 (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా హరీష్ గుప్తా నియామకం అయ్యారు. తక్షణమే విధుల్లో చేరాలని ఈసీ ఆదేశించింది. సాయంత్రం 5 గంటల లోపు బాధ్యతలు తీసుకోవాలంటూ ఉత్తర్వుల్లో పేర్కొంది ఈసీ. ఎన్నికల్లో పక్షపాతవైఖరిని అవలంబిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని ఆ పదవి నుంచి బదిలీచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిపాదించగా.. రవికుమార్ గుప్తా పేరును డీజీపీగా సెలక్ట్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఈసీ.. సాయంత్రం లోగా డీజీపీగా పదవీ బాధ్యతలు చేపట్టాలని స్పష్టం చేసింది.

## ఫిర్యాదులపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

## చర్యలు తీసుకోవడంలో సిఇవో మీనా వెనుకంజ: బోండా

విజయవాడ, మే 6 (ప్రజా మంటలు): వైకాపా అరాచకాలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించినట్లుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం స్పందించట్లేదని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు సీఈవో ముకేశ్‌కుమార్ మీనా ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్న చొరవ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేకపోవడం వెనుక మర్మం ఏమిటో తెలియాలన్నారు. 'వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టింగ్ వేయించాడని విజయవాడ నార్త్ ఏసీపీ ప్రసాద్, నున్న సీఐ దుర్గాప్రసాద్‌లు వైకాపా తొత్తులుగా పని చేస్తున్నారు. తను చెప్పినట్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయలేదని ఎస్టీ సర్వేయర్‌పై వైకాపా కార్పొరేటర్ గణేశ్ భర్త దాడి చేయించాడు. ఈ ఘటనలో వైకాపా నేతల మీద నామమాత్రపు కేసులు పెట్టి, బాధితులపైనా ఎదురు కేసులు నమోదు చేశారు. గతంలో సదురు అధికారులపై ముకేశ్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆయన ఎందుకు భయపడుతున్నారో సమాధానం చెప్పాలి. అధికార పార్టీ పట్ల అంత మెతక వైఖరి దేనికో బహిర్గతం చేయాలి'అని బొండా ఉమా డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తోందని విమర్శించారు. ఇద్దరు అధికారుల బాగోతంపై కేంద్ర ఎన్నికల సంఘానికి, కొత్త డీజీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# కేంద్ర పథకాలు జగన్ సొంత సోకులు

### వికసిత భారత్‌లో మనమూ భాగస్వామ్యం అవుదాం - రాజమహేంద్ర సిభలో జగన్‌పై పవన్ నిప్పులు



రాజమహేంద్రవరం,మే6 (ప్రజా మంటలు): ఏపీ సీఎం జగన్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి పడకేసిందని వివరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన ప్రజాగళం సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సొంత పథకాలుగా సీఎం జగన్ బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. వాటికి జగనన్న కాలనీలు అని పేరు పెట్టుకున్నారని విమర్శించారు. జగన్ హయాంలో కుంభకోణాలకు లెక్కే లేదని తెలిపారు. మోదీ వికసిత్ భారత్ కలలో తాము కూడా భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు.'దేశానికి అభివృద్ధితోపాటు గుండె ధైర్యం అవసరం అని, శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే గుండె ధైర్యం కావాలని పవన్ కల్యాణ్ అభిప్రాయ పడ్డారు. మోదీ లాంటి నేత కేంద్రంలో ఉండటంతో గత పదేళ్లుగా భారత్ వైపు చూడాలంటే మిగతా దేశాలు భయపడుతున్నాయని వివరించారు. మోదీ గొంతెత్తితే దేశంలోని అణువణువూ స్పందిస్తోంది' అని స్పష్టం చేశారు. హిమాలయ పర్వతాలంత ఎత్తైన జాతీయత మాకు ఉంది.. మోదీ ముందుండి ఏపీని నడిపించాలని కోరారు. గతంలో పద్మ అవార్డులు రాజకీయాలు చేసే వారికి మాత్రమే వచ్చేవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో అర్హులకు పద్మ అవార్డులు దక్కుతున్నాయని పేర్కొన్నారు. 135 పద్మశ్రీ అవార్డులు దక్షిణ భారతీయులకు ఇచ్చిన ఘనత మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. భారత్ శక్తిని ప్రపంచానికి చాటిన మహానుభావుడు మోదీ అని స్పష్టం చేశారు. విష ఘడియలు నుంచి అమృత ఘడియలు వైపు మోదీ తీసుకువెళ్ళాలని.. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నారు అని' స్పష్టం చేశారు.జగన్ ఐదు కోట్ల మందిని హింసిస్తున్నాడని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. జగన్ అవినీతి పాలన అంతమొందించేందుకు మోదీతో కలిసి పనిచేస్తున్నాం అని వివరించారు. అయోధ్యకు శ్రీరామచంద్రుడిని తీసుకొచ్చిన మహానుభావుడు మోదీ అని' పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.

## ఘర్షణలో విద్యార్థికి గాయాలు

### ఆస్ట్రేలియాలో గాయపడ్డ విద్యార్థి మృతి



చండీగఢ్,మే6 (ప్రజా మంటలు): ఆస్ట్రేలియాలో కత్తి పోట్లకు గురైన భారత విద్యార్థి నవ్‌జీత్ సంధు మృతి చెందారు. భారత విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో అతడు ప్రాణాలు కోల్పోయాడని మృతుడి బంధువు యష్‌వీర్ వెల్లడించారు. మెల్‌బోర్న్‌లో శనివారం రాత్రి జరిగిన ఘటనలో మరో విద్యార్థి గాయాల పాలయ్యారు.అద్దె విషయంలో భారత్‌కు చెందిన కొందరు విద్యార్థులు ఘర్షణ పడుతుండగా.. వారిని ఆపేందుకు వెళ్లి నవ్‌జీత్ ప్రాణాలు కోల్పోయాడని యష్‌వీర్ తెలిపారు. 'తాను ఉంటున్న ఇంటినుంచి వస్తువులు తెచ్చుకునేందుకు వెంట రావాలని సంధును అతడి స్నేహితుడు అడిగాడు. దాంతో ఇద్దరూ కలిసివెళ్లారు. తన స్నేహితుడు ఇంటి లోపలికి వెళ్లిన తర్వాత పెద్ద కేకలు వినిపించాయి. వారిమధ్య గొడవ జరుగుతుందని అర్థమై.. సంధు కూడా లోపలికి వెళ్లాడు. ఘర్షణ వద్దని వారిని వారించే ప్రయత్నం చేశాడు. అప్పుడే అతడి ఛాతిలోకి కత్తి దూసుకెళ్లింది' అని వెల్లడించారు. అతడిని తీసుకెళ్లిన మిత్రుడికి గాయాలయ్యాయని చెప్పారు. దీని గురించి ఆదివారం ఉదయం తమకు సమాచారం అందిందని తెలిపారు. ఈ జులైలో నవ్‌జీత్ తను కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లాల్సిఉందని, ఇంతలోనే ఇలా జరగడంతో అంతా షాక్‌లో ఉన్నామని వాపోయారు. మృతదేహాన్ని సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కోరారు. నవజీత్.. హరియాణాలోని కర్నాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఏడాదిన్నర క్రితం స్టడీ వీసాపై ఆస్ట్రేలియా వెళ్లారు. నిందితుడిది కూడా అదే ప్రాంతమని తెలుస్తోంది.

# ప్రచారం ఉధృతం చేసిన జగన్

**సుడిగాలి ప్రచారంతో దూకుడు**
**రానున్న ఎన్నికలు ఐదేళ్ల భవిష్యత్‌కు నిదర్శనం**
**బాబు పేరు చెబితే ఒక్క మంచిపని గుర్తుకు రాదు**
**బాపట్ల జిల్లాలో రోడ్‌షోలో జగన్**

బాపట్ల, మే6 (ప్రజా మంటలు): ఏపీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని రేపల్లెలో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. త్వరలో జరుగబోయే ఎన్నికలు ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కావని.. ఐదేళ్ల ఇంటింటి భవిష్యత్‌ను నిర్ణయించబోయేవన్నారు. జగన్‌కు ఓటేస్తేనే ప్రస్తుత పథకాలు కొనసాగుతాయని.. బాబుకు ఓటువేస్తే ముగింపేనన్నారు. బాబును నమ్మడమంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. సాధ్యం కాని హామీలను గుప్పించి మోసం చేస్తున్నారని.. అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రజల దీవెనతో 59 నెలల పాలనలో గతంలో ఎన్నడూ చూడని మార్పులు తెచ్చామన్నారు. రూ.2.70లక్షల కోట్లు బటన్ నొక్కి, నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. 2.31లక్షల కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని 99శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం వైసీపీదేనన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచి పని కూడా పేదవారికి గుర్తుకు రాదన్నారు. మళ్లీ బాబు అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 2014 టీడీపీ మేనిఫెస్టోను చదివి వినిపించారు. హామీల్లో ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించిన జగన్.. పొరపాటున మళ్లీ ఆయనకు ఓటేస్తే అప్పటి పరిస్థితులు వస్తాయని.. ప్రజలంతా ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. పద్నాలుగేళ్లు సీఎంగా పని చేసిన చంద్రబాబు నాయుడి పేరు చెబితే ఒక్క పథకం, చేసిన మంచి గుర్తుకు రాదని.. 58 నెలల పాలనలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులెన్నో తీసుకొచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం రేపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రేపల్లె సిద్ధమేనా? మండుటెండను లెక్క చేయకుండా వచ్చిన మీ అభిమానానికి కృతజ్ఞతలు. మీ అందరి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, ఆత్మీయతల మధ్య మీ బిడ్డ ఇక్కడకు వచ్చిన ప్రతి అక్కకూ, ప్రతి చె÷-లలెమ్మకి, ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ ..మీ అందరి ఆప్యాయతలకు, ప్రేమానురాగాలకు, మీ అందరి ఆత్మీయతలకు మీ జగన్ రెండు చేతులు జోడించి , హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మరో వారం రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. చంద్రబాబును నమ్మడం అంటే.. మళ్లీ మోసపోటం. చంద్రముఖిని నిద్ర లేపడమే. చంద్రబాబును మళ్లీ నమ్మడం అంటే.. కొండ చిలువ నోట్లో తలకాయ పెట్టడం. ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని ఆయన మేనిఫెస్టోలకు ఇదే అర్థం. ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకోండి.దేవుడి దయతో మీ అందరి చల్లని దీవెనలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకువచ్చాడు. గతంలో ఎప్పుడూ జరగని విప్లవాలను మీ బిడ్డ తీసుకురాగలిగాడు. ఆలోచన చేయండి. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రూ.2లక్షల 70 వేల కోట్ల రూపాయిలు బటన్ నొక్కడం...నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ అయ్యాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు.. నేరుగా వారి ఖాతాల్లోకే డబ్బులు వెళ్లిపోయాయి. మీ బిడ్డ పాలన కంటే ముందు ఈ మాదిరిగా బటన్లునొక్కడం అన్నది, ఈ మాదిరిగా డబ్బులు నేరుగా నా అక్కచె÷-లలెమ్మల ఖాతాల్లోకి ఇన్ని పథకాల ద్వారా వారి చేతికే రావడం అన్నది గతంలో ఇంతకు ముందు ఎప్పుడైనా చూశారా? అని అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా.. 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం ఇది. మీ బిడ్డ పాలనలోనే ఈ మార్పు అంతా.ఇప్పుడు నేను గడగడా కొన్ని పథకాల పేర్లు మచ్చుకు చెబుతాను. ఈ పథకాలన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ పథకాలన్నీ మీకు అందాయా అని మీరే ఆలోచించండి. గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, బైలింగువల్ టెక్ట్స్ బుక్స్, బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు ఆ తల్లులను ప్రోత్సహిస్తూ ఓ అమ్మ ఒడి.. గతంలో ఉన్నాయా? గతంలో జరిగిందా?. పూర్తి ఫీజులతో...ఏ అక్కా...ఏ చె÷-లలెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన.. చదువుల కోసం తెచ్చిన ఈ పథకాలు గతంలో ఎప్పుడైనా చూసారా?.. అని అన్నారు. ఒక ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, నా అక్కచె÷-లలెమ్మల పేరిట ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు వారిపేరిట రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమంతో పాటు అందులో 22 లక్షల ఇళ్లు కడుతున్న కార్యక్రమం కూడా చేపట్టాం. అక్కచె÷-లలెమ్మల స్వాలంబన, సాధికారత కోసం ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వం గతంలో ఎక్కడైనా ఉందా?
అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ కానుక. ఇంటి వద్దకే పౌర సేవలు, పథకాలు.. ఇవన్నీ ఇంటికే వచ్చే పాలనగానీ, పథకాలుగానీ గతంలో ఎప్పుడైనా చూశారా?. రైతన్నలకు పెట్టుబడికి సహాయంగా ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా రైతుభరోసా, రైతన్నలకు ఓ ఉచిత పంటలబీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూటే 9 గం.ల ఉచిత విద్యుత్, ఒక ఆర్బీకే వ్యవస్థ...ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని అడుగుతున్నాను. స్వయం ఉపాధికి అండగా తోడుగా ఉంటూ సొంత ఆటోలు, టాక్సీలు నడుపుతున్న డ్రైవరన్నలకు ఓ వాహన మిత్ర, నేతన్నలకో నేతన్న నేస్తం, మత్స్యకారులకు ఓ మత్స్యకార భరోసాతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లకు, పక్కనే తోపుడు బళ్లలో ఉన్నవాళ్లకు, ఇడ్లీ కొట్టు పెట్టుకున్న వాళ్లకు, శ్రమజీవులకు తోడుగా ఉంటూ ఓ చేదోడు, ఓ తోడు అనే పథకం అందిస్తున్నాం. లాయర్లకు ఒక లా నేస్తం. ఇలా స్వయం ఉపాధి రంగంలో ఇంత మందికి తోడుగా ఉంటున్న పరిస్థితి గతంలో ఎప్పుడైనా జరిగాయా?పేదవాడు ఆరోగ్యం కోసం అప్పులు పాలవ్వకూడదని... పేదవాడు వైద్యం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదు. ఏకంగా ఆరోగ్యశ్రీని విస్తరించాం. రూ.25 లక్షల దాకా ఉచితంగా వైద్యం. పేదవాడికి ఆరోగ్య ఆసరా. గ్రామంలోనే విలేజ్ క్లినిక్. గ్రామంలోనే ఫ్యామిలీ డాక్టర్. ఇంటికే ఆరోగ్య సురక్ష. ఇన్ని విప్లవాత్మక మార్పులు పేదవాడి ఆరోగ్యం కోసం ఏ ప్రభుత్వమైనా ఎప్పుడైనా చేసిందా అని అడుగుతున్నానని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులు. గ్రామంలో అడుగు పెడుతూనే ఒక గ్రామ సచివాలయం కనిపిస్తుంది. ఏకంగా 600 రకాల సేవలు అదే గ్రామంలో అక్కడి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. 60-70 ఇళ్లకు ఒక వలంటీర్ వ్యవస్థ. పథకాలు నేరుగా ఇంటికి వచ్చే కార్యక్రమం. పెన్షన్లు నేరుగా ఇంటికొచ్చే కార్యక్రమం. పౌరసేవలు నేరుగా ఇంటికొచ్చే కార్యక్రమాలు. రేషన్ బియ్యం నేరుగా ఇంటి వద్దకు వచ్చే కార్యక్రమాలు. గతంలో ఎప్పుడైనా జరిగిందా ? అని అడుగుతున్నాను. గ్రామంలోకి అడుగుపెడుతూనే ఒక సచివాలయ వ్యవస్థ. ఆ సచివాలయ వ్యవస్థ నుంచి నాలుగు అడుగులు ముందుకు వేస్తే రైతన్నను చేయి పట్టుకు నడిపిస్తూ ఓ ఆర్బీకే. మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తే ప్రతి పేదవాడికీ వైద్యంపరంగా అండగా ఉంటూ విలేజ్ క్లినిక్. ఇంకో నాలుగు అడుగులు ముందుకు వేస్తే అదే గ్రామంలో నాడు-నేడు ద్వారా బాగుపడ్డ ఇంగ్లీష్ మీడియం బడి. గ్రామానికే ౖ÷బైర్ గ్రిడ్, గ్రామంలోనే డిజిటల్ లైబ్రరీ. ఇవన్నీ కాక గ్రామంలోనే నా అక్కచె÷-లలెమ్మల రక్షణ కోసం ఓ మహిళా పోలీస్. అక్కచె÷-లలెమ్మల ఫోన్‌లో దిశ యాప్. ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని అడుగుతున్నాను. మరో పక్క 14 ఏళ్లు సీఎంగా చేసానంటాడు చంద్రబాబు. 3 సార్లు సీఎం అంటాడు. చంద్రబాబు పేరు చెబితే ఏ ఆయన చేసిన మంచి ఒక్కటైనా గుర్తుకు వస్తుందా అని నా అవ్వాతాతలను, అక్కాచె÷-లలెమ్మలను అడుగుతున్నాను. చంద్రబాబు పేరు చెబితే ఏ పేదకైనా ఆయన చేసిన ఒక్కటంటే ఒక్క స్కీమ్ అయినా గుర్తుకు వస్తుందా అని అడుగుతున్నాను. మరి ఇలాంటి చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అబద్దాలు మోసాలు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు చంద్రముఖి. ఆయన మాయలు, ఆయన మోసాలు ఎలా ఉంటాయో...ఒక్కసారి మీ అందరికీ చూపిస్తాను. మన రాష్ట్రం ఒక పంట పొలం అనుకుంటే.. ఆ పొలాన్ని సాగు చేసే బాధ్యతను జగన్ అనే ఒక రైతుకి ఇచ్చారనుకోండి. ఆ జగన్ అనే మీ బిడ్డ.. మీ అన్న ఈ ఐదేళ్లలో రాష్ట్రమనేఘీ పొలంలో గడగడా చెప్పిన స్కీమ్‌లు, చేసిన మార్పులు, విప్లవాత్మకమార్పులు.. వీటినే విత్తనాలుగా ఇంటింటా అభివృద్ధి, సంక్షేమం, మంచి భవిష్యత్తు అనే మొక్కల్ని నాటాడు మీ బిడ్డ. ఇవాళ్టికి ఐదు సంవత్సరాలు అయ్యింది. ప్రతీ గ్రామం, పట్టణం, సామాజిక వర్గంలో నాటిన మొక్కలు ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చాయి. మరో పదిహేనేళ్లలో ఇవి వృక్షాలు అవుతాయి. పిల్లలు క్వాలిటీ చదువులతో బయటకు వస్తారు. బతుకులు, తలరాతలు మారుతాయి. పేదరికం మటుమాయమైపోతుంది. ఈ బిడ్డ ప్రతీ ఆలోచన పేదవాడి బతుకు ఎలా మార్చాలనే. మరో వంక చంద్రబాబుని చూస్తే 14 ఏళ్లు పని చేసిన ఈ పెద్దమనిషి పేరు చెబితే.. తాను ఫలానా మంచి చేశాను, స్కీమ్ ఇచ్చానని చెప్పుకోలేని స్థితి. ఆయన మోసాలు గమనించాలి. చంద్రబాబు అధికారం వస్తే మాయలు, మోసాలు ఎలా



ఉంటాయో 2014లో ఇచ్చిన ఈ పాంప్‌లెంట్ చూస్తే అర్థమవుతుంది.
ఇది గుర్తుందా? (2014 టీడీపీ మేనిఫెస్టో చూపిస్తూ).. 2014లో ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు ఇదే ముగ్గురితో కలిసి కూటమిగా ఏర్పడి ఈ పాంప్లెట్ మీద చంద్రబాబు నాయుడు గారు స్వయంగా సంతకం పెట్టి.. ప్రధాన హామీల పేరుతో సంతకం పెట్టిన ఈ పాంప్లెట్‌ను మీ ప్రతి ఇంటికీ పంపించాడు. మరి ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఇందులో చెప్పినవి ఒక్కటంటే ఒక్కటైనా జరిగిందా అన్నది నేను మిమ్మల్ని అడుగుతాను మీరే సమాధానం చెప్పండని అన్నారు. రైతు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు. మరి రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా? రెండో ముఖ్యమైన హామీ.. పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు. అక్కాచె÷-లలెమ్మల పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు, ఏకంగా రూ.14,205 కోట్లు పొదుపు సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు. ఇందులో ఒక్క రూపాయైనా మాఫీ చేశాడా?.మూడో ముఖ్యమైన హామీ.. అక్కా మూడో ముఖ్యమైన హామీ.. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు మీ బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నాడు. నేను అడుగుతున్నాను.. రూ.25 వేల కథ దేవుడెరుగు ఒక్కరి ఖాతాలో అయినా కనీసం ఒక్క రూపాయి అయినా డిపాజిట్ వేశాడా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. ముఖ్యమైన హామీల్లోనాలుగోది.. ఇంటింటికీ ఉద్యోగం. ఉద్యోగం ఇవ్వకపోతే రూ.2 వేలు నిరుద్యోగ భృతి ప్రతి నెలా అన్నాడు. ఐదేళ్లు అంటే 60 నెలలు, నెలకు రెండు వేలు చొప్పున ప్రతి ఇంటికీ రూ.1,20,000 ఇచ్చాడా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు.
ఐదో హామీ.. అర్హులందరికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు అన్నారు. ఇన్ని వేల మంది ఇక్కడున్నారు కదా. చంద్రబాబు హయాంలో చంద్రబాబు మీలో ఏ ఒక్కరికైనా కూడా ఒక్క సెంటు స్థలమైనా ఇచ్చారా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. రూ.10,000 కోట్లతో బీసీ సబ్‌ఎ÷-లాన్, చేనేత పవర్ లూమ్స్ రుణాల మాఫీ అన్నాడు.. అయ్యిందా?. విమెన్ ప్రొటెక్షన్ ఫోర్సు ఏర్పాటు చేస్తామన్నాడు.. చేశాడా?. సింగపూరుకు మించి అభివృద్ధి చేస్తామన్నాడు.. చేశాడా? ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మిస్తామన్నాడు జరిగిందా? మన రేపల్లెలో ఏమైనా కనిపిస్తోందా? మరి ఆలోచన చేయమని అడుగుతున్నా. కనీసం ఒక్కటంటే ఒక్కటైనా అయిందా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. నేను అడుగుతున్నా పోనీ ప్రత్యేక హోదా అయినా ఇచ్చాడా? దాన్నీ అమ్మేశాడు. మరి నేను అడుగుతున్నా.
ఇప్పుడు మళ్లీ ఇదే ముగ్గురూ కూటమిగా ఏర్పడ్డారు. ఇదే చంద్రబాబు సూపర్ సిక్స్ అంట నమ్ముతారా?, సూపర్ సెవెన్ అంట నమ్ముతారా? ఇంటింటికీ కేజీ బంగారం ఇస్తారంట నమ్ముతారా? ఇంటింటికీ బెంజికారు కొనిస్తారట నమ్ముతారా? ఆలోచన చేయమని మీ అందరినీ కోరుతున్నాను. ఇలాంటి మోసగాళ్లతో, వ్యక్తులతో మనం యుద్ధం చేస్తున్నాం. మళ్లీ వలంటీర్లు ఇంటికే రావాలన్నా.. పేదవాడి భవిష్యత్ బాగుపడాలన్నా.. పథకాలన్నీ కొనసాగాలన్నా.. లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా.. మన పిల్లలు, వారి బడులు, వారి చదువులు ఇవన్నీ బాగుపడాలన్నా.. మన వ్యవసాయమూ, హాస్పిటల్ మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగాలంటే ఏం చేయాలి? ఫ్యాన్ గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. నొక్కితే 175 కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలే లేదు.. సిద్ధమేనా?.ఇక్కడో అక్కడో ఎక్కడో మన గుర్తు తెలియని వాళ్లు ఎవరైనా ఉంటే మన గుర్తు ఫ్యాను. అన్నా మన గుర్తు ఫ్యాన్, తమ్ముడూ మన గుర్తు ఫ్యాన్, అక్కా మన గుర్తు ఫ్యాన్, పెద్దమ్మ మన గుర్తు ఫ్యాన్, అక్కడ అవ్వ మన గుర్తు ఫ్యాన్ మర్చిపోకూడదు, చె÷-లలెమ్మా మన గుర్తు ఫ్యాన్, అక్కడ చె÷-లలెమ్మలు మన గుర్తు ఫ్యాన్.. అన్నా తమ్ముడు మన గుర్తు ఫ్యాన్. మంచి చేసిన ఈ ఫ్యాను ఇంట్లోనే ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఇంటి బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ సింకులోనే ఉండాలి.మీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈవూరు గణేష్, ఎంపీ అభ్యర్థిగా నందిగాం సురేష్‌లపైపై మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు వారిపై ఉంచవలసిందిగా సవినయంగా కోరుతున్నాను అని చెబుతూ సీఎం జగన్ తన ప్రసంగం ముగించారు.

# అభివృద్ధిలో భారత్ ముందంజ

### రిజర్వేషన్ల రద్దు ప్రచారం దుర్మార్గం
### మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం
### పెద్దపల్లి ప్రచార సభలో బిజెపి అధ్యక్షుడు నడ్డా



పెద్దపల్లి,మే6 (ప్రజా మంటలు):
ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గతంలో మొబైళ్లు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాళ్లమని గుర్తుచేశారు. ప్రస్తుతం మేడిన్ ఇండియా ఫోన్లు వాడుతున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. దేశంలో 56 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించినట్లు నడ్డా వివరించారు. 52 వేల కిలోమీటర్ల మేర రైల్వే విద్యుదీకరణ చేసినట్లు తెలిపారు. 'దేశంలో విమానాశ్రయాల సంఖ్య 148కి పెంచాం. లక్షలాది గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాం. 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. పేదలకు 4 కోట్ల ఇళ్లు కట్టించాం. మోదీ హయాంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. రాష్ట్రానికి వందేభారత్ రైలు సేవలు అందించాం. రెండు పడక గదుల ఇళ్ల పేరుతో కేసీఆర్ మోసగించారు. కేసీఆర్ హామీ ఇచ్చిన 2 పడక గదుల ఇళ్లు మేం పూర్తి చేస్తాం. ప్రధానమంత్రి ఆవాస్ యోజనను కేసీఆర్ ఉపయోగించుకోలేదు. ఇప్పుడు పీఎంఏవై పథకాన్ని రేవంత్‌రెడ్డి కూడా ఉపయోగించుకోవట్లేదు' అని జేపీ నడ్డా విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మతపరమైన రిజర్వేషన్ల కారణంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని జేపీ నడ్డా అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పారు.

మోదీ రిజర్వేషన్లు రద్దు చేస్తారని రాహుల్ గాంధీ చెబుతున్నారని, అధి సరికాదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేసే విధంగా బీజేపీ పనిచేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సనాతన ధర్మానికి వ్యతిరేకమైన పార్టీ విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక నిజాయితీతో కూడిన పాలన అందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధిలో దేశాన్ని ఐదో స్థానంలో నిలిపిన ఘనత మోదీకే దక్కిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇండ్లు నిర్మించామని అన్నారు. రానున్న ఐదేళ్లలో మరో 3 కోట్ల ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు రెడీ చేశామని చెప్పారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కు అంగీకరించలేదని, ఇప్పటి రేవంత్ రెడ్డి సర్కారు కూడా యాక్సెప్ట్ చేయడం లేదని అన్నారు. తెలంగాణకు మూడు వందే భారత్ రైళ్లు ఇచ్చామని అన్నారు. పెద్దపల్లికి లాభం చేకూర్చేలా నిజామాబాద్ నుంచి పెద్దపల్లి మీదుగా ఇండోర్‌కు రైలును ప్రారంభించనున్నామని నడ్డా చెప్పారు.

## జగిత్యాలలో గురువు రమణయ్యకు కెసిఆర్ పరామర్శ

### ఆశీర్వాదం తీసుకున్న బిఆర్ఎస్ అధినేత



జగిత్యాల,మే 6 (ప్రజా మంటలు):
జగిత్యాలలో తన గురువు, ప్రముఖ కవి, రచయిత జైశెట్టి రమణయ్య ఇంటికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. కేసీఆర్ సిద్దిపేటలో ఇంటర్ చదువుకునే రోజుల్లో హిస్టరీ స్జబెక్ట్ చెప్పిన గురువు జైశెట్టి రమణయ్య. అనారోగ్యంతో బాధపడుతున్న రమణయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులతో కేసీఆర్ మాట్లాడారు. బస్సు యాత్రలో భాగంగా జగిత్యాలలో బస చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, స్థానికంగా నివాసం ఉంటున్న తన చిన్న నాటి గురువు ప్రముఖ కవి జైశెట్టి రమణయ్య వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. వయోభారంతో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న వారిని కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్దిపేట జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కేసీఆర్ నెమరు వేసుకున్నారు. సిద్దిపేట జిల్లా కావాలని 30 ఏండ్ల కిందనే కేసీఆర్ నాటి కేంద్ర మంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు రమణయ్య గుర్తు చేశారు. ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత నీదేనని తన శిష్యుడు కేసీఆర్ ను కొనియాడారు. సాధించిన రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేసి తెలంగాణ ఔన్నత్యాన్ని దేశంలో నిలిపావని మెచ్చుకున్నారు. కష్టాలను నష్టాలను సుఖాలను బాధలను జయాలను అపజయాలను సమ స్థితిలో స్వీకరించడం కేసీఆర్ కు చిన్ననాటి నుండీ అలవాటేనని అదే ఆయన విజయాలకు మూలమని, అదే స్థిత ప్రజ్ఞతను కొనసాగిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధిస్తూ తెలంగాణ ప్రజల కన్నీళ్లు తూడ్చుడంలో ముందుండాలని, తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఇంకా చాలా చేయాల్సి ఉన్నదని తన శిష్యునికి రమణయ్య ఉద్బోధించారు. తనను పరామర్శించడానికి వచ్చిన శిష్యుడు కేసీఆర్ తో పావుగంట పాటు ఇష్టాగోష్టి కొనసాగించారు. అనంతరం గురువు వద్ద మరోసారి ఆశీర్వాదం వీడ్కోలు తీసుకుని తన పదమూడో రోజు బస్సు యాత్రను కొనసాగించేందుకు కేసీఆర్ ముందుకు కదిలారు.



## టూ వీలర్ దొంగల ముఠా పట్టివేత

హైదరాబాద్,మే 6 (ప్రజా మంటలు):
నగరంలోని మోటర్ సైకిల్లను దొంగతనం చేసే ముఠాను పట్టుకున్నారు పోలీసులు. సోమవారం నాడు మోటార్‌సైకిల్ చోరీకి పాల్పడుతున్న సమయంలో ఇద్దర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 14 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు శ్యాంస్ బిలాల్, రాసూరి సుకేశ్వర్ అలియాస్ లోకేష్ గా గుర్తించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస రెడ్డి స్పందిస్తూ విలాసవంతమైన జీవనశైలికి అలవాటుపడి నగరంలో బైక్‌లు, స్కూటర్లను దొంగిలిస్తున్నారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలు మధురానగర్, ఖైరతాబాద్, మీర్‌పేట్, రాజేంద్రనగర్, హుమయూన్‌నగర్, పటాన్‌చెరువు, గుడిమల్కాపూర్, అబిడ్ రోడ్, సరూర్‌నగర్, చాంద్రాయణగుట్ట, హుమాయూన్‌నగర్‌తో సహా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీకి గురైనట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశామని విచారణ చేపట్టి మరిన్ని వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

## వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్

వరంగల్,మే6 (ప్రజా మంటలు):
వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్ అన్నారు. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. అగస్టు 15వ తేదీలోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పనిదినాలను 200 రోజులు చేస్తామని వెల్లడించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తామన్నారు. పాలకుర్తి లిఫ్ట్ ఈరిగేషన్ పత్తిపాక రిజర్వాయర్ తో పాటు కుక్కలాగూడూర్ బండలవాగు ప్రాజెక్టు నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని రాజ్ ఠాకుర్ తెలిపారు.

## కెసిఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే

### రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీష్ రావు



మెదక్,మే6 (ప్రజా మంటలు):
మెదక్‌ను అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి నానా మాటలు అంటున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే. ఈ ఎన్నికల్లో రేవంత్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి అని హరీశ్‌రావు సూచించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. దేశాన్ని పదేండ్లు పాలించిన బీజేపే ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పట్లేదు. 5 నెలల తన పాలనలో ఏం జరిగిందో రేవంత్ రెడ్డి కూడా చెప్పడం లేదు. తెలంగాణ ఏడు మండలాలను ఏపీలో కలిపేందుకు సహకరించిన బీజేపీకి కూడా గుణపాఠం నేర్పాలి. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలు అమలు అవుతున్నాయని చెప్పాడు. అవి అమలవుతున్న గ్రామాల్లోనే కాంగ్రెస్ వాళ్లు ఓట్లు అడగండి. అమలుకాని చోట ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చినందకు కాంగ్రెస్ అధిష్టానం క్షమాపణ చెప్పాలి. వంద రోజుల్లో అమలు చేస్తామంటూ కాంగ్రెస్ రాసిచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. మెదక్ జిల్లా ముద్దుబిడ్డ కేసీఆర్ ఉద్యమాన్ని మెదక్ నుండే ప్రారంభించారు. రాష్ట్రమంతా ఉద్యమం చేపట్టారు. ఓటుతో కాంగ్రెస్, బీజేపీలకు మెదక్ ప్రజలు గుణపాఠం చెబుతారు. బీజేపీ 10 సంవత్సరాల పాలనలో ఆదానీ, అంబానీలకు మేలు చేసింది తప్ప పేదవాడికి చేసిందేమీ లేదు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేటలను జిల్లాలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసింది కేసీఆర్. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనం పోగొట్టుకోవడమే. ఉన్న జిల్లాలను పోగొట్టడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. మెదక్ బీజేపీ అభ్యర్థి గిమ్మిక్కులు, ఫేక్ వీడియోలతో ప్రచారం చేయబోతున్నాడు. ఫేక్ వీడియోలు, సోషల్ మీడియాలో బోగస్ ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు. తప్పుడు వార్తలపై, బోగస్ సోషల్ మీడియా ప్రచారాలపై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాం. మెదక్ ప్రజలు నిజాలను గ్రహించి ఓటు వేయాలి అని హరీశ్‌రావు కోరారు.



## కెసిఆర్ బస్సును తనిఖీ చేసిన పోలీసులు

జగిత్యాల,మే 6 (ప్రజా మంటలు):
జగిత్యాలలో కేసీఆర్ బస్సును ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఎన్నికల అధికారులకు సహకరించారు. బస్సులో ఎలాంటి నగదు లేకపోవడంతో ఎన్నికల అధికారులు వెనుదిరిగారు. జగిత్యాల నుంచి నిజామాబాద్‌కు బయల్దేరిన కేసీఆర్ బస్సును మార్గ మధ్యలో ఆపి తనిఖీ నిర్వహించారు. మరికాసేపట్లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి కేసీఆర్ బస్సు యాత్ర చేరుకోనుంది. నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా కేసీఆర్ ప్రచారం నిర్వహిస్తారు. అనంతరం రోడ్డు షోలో పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ ప్రసంగం కోసం జనాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తెలంగాణలో బిజెపికి టిడిపి మద్దతు

### పార్టీ సీనియర్ నేత అరవింద్ కుమార్ గౌడ్ ప్రకటన

హైదరాబాద్,మే 6 (ప్రజా మంటలు):
తెలంగాణలో బిజెపికి మద్దతు ఇవ్వాలని టిడిపి నిర్ణయించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం – బీజేపీ – జనసేన ఎన్డీఏ కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో కూడా బీజేపీ పార్టీకి తెలుగుదేశంమద్దతిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు టీటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, రాష్ట్ర కీలక నేతలు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలుగుదేశం ప్రధాన కార్యాలయంలో ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. టీటీడీపీ నేతలతో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత చింతల రామచంద్రారెడ్డి చర్చించారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై మాట్లాడారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో టీటీడీపీ బీజేపీకి మద్దతిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఉపాధ్యక్షుడు చింతల రామచంద్ర రెడ్డి తెలిపారు. అభివృద్ధి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మాదిరిగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పనిచేస్తున్నారని అన్నారు. ఎలాంటి భేషజాలు పెట్టుకోకుండా టీడీపీ నేతలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు బీజేపీకి సహకరించాలని కోరారు. తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకు బీజేపీకి మళ్లే విధంగా కృషి చేయాలని అన్నారు. టీడీపీ ఓటు బ్యాంకు ఇతర పార్టీలకు మళ్లకుండా చూడాలని అన్నారు. ఈ ఎన్నికల్లో వేరే పార్టీలకు ఓటు వేస్తే తమ రెండు పార్టీలకు కూడా నష్టమేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి కిషన్ రెడ్డికి టీడీపీ నేతలు ఇస్తున్న మద్దతు శుభ పరిణామమని అన్నారు. ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కేడర్ కూడా భారీగా పాల్గొనాలని చింతల రామచంద్ర రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ సభ తెలంగాణకు దశా, దిశా, దిక్సూచిని సూచిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్, సీనియర్ నేతలు సాయిబాబా, కాట్రగడ్డ ప్రసూన, శ్రీపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుండి14 సీట్లు గెలుస్తాం

### జగిత్యా ప్రచారంలో వివేక్ వెంకటస్వామి



జగిత్యాల,మే 6 (ప్రజా మంటలు):
తెలంగాణలో కాంగ్రెస్ హవా ఉందన్నారు చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుండి 14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తరుపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిందని బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాలు అది కారంలో ఉండి ప్రజలకు ఏమి చేయలేదన్నారు. మోదీ, అమిత్ షా.. అదానీ, అంబానీ లాంటి పెద్ద పెద్ద వ్యాపార వేత్తల కోసమే పనిచేశారని ఆరోపించారు. వారికే లక్షల కోట్లు రుణమాఫీ చేశారన్నారు. పేదవారికి అకౌంట్లో డబ్బులు వేస్తామని చెప్పి వేయలేదని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని చెప్పారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. జగిత్యాలలో షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేసే అవకాశం ఉన్నా ఓపెన్ చేయలేదన్నారు. జగిత్యాలలో జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చేస్తామని.. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే సబ్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. 200 కోట్లతో త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే కారు ఢీకొని వ్యక్తి మృతి

హైదరాబాద్,మే 6 (ప్రజా మంటలు):
రంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారును ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో ప్రచారం ముగించుకొని వెళ్తుండగా ఎమ్మెల్యే కారును ఓ బైక్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా, పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రుడిని కల్వకుర్తిలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పలు సంఘాల ఐక్య సంఘం ఆత్మీయ సమావేశం

### పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

మెట్ పల్లి మే 06 (ప్రజామంటలు):
మెట్ పల్లి పట్టణంలో వెంకట్ రెడ్డి గార్డెన్ లో నిర్వహించిన పంబాల, దేవతా పోతురాజుల, బైండ్ల, కోలుపుల, అసాది ఐక్య సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వెంకట స్వామి మాట్లాడుతూ.... గ్రామ దేవతల ఆత్మీయ సమ్మేళనంలో వారి సమస్యలు ప్రభుత్వము గ్రామ పూజారులుగా గుర్తించి వారికి దీప దూప నైవేద్యం ఆలయ వేతనం ఇవ్వాలని మరియు తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లాలలో కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని మరియు వీరి ఉప కులాలలో కొందరికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉప కులాలు ఎవరికి రావో వారికి ఎస్సీ సర్టిఫికెట్ వచ్చేలా సీఎం దృష్టికి తీసుకెళ్తామని అదే విధంగా వారి గౌరవ వేతనం కమ్యూనిటీ హాల్లో ఇతర సమస్యలు



వారి దృష్టికి తీసుకెళ్తానని ఈ ఎన్నికలు అయినంక ప్రభుత్వం సీఎం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం వీరి సమస్య సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే కాంగ్రెస్ అన్ని గ్యారెంటీల హామీలు నెరవేర్చారని అలాగే మన ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చాలా మంచివారు మన ప్రాంతం పట్ల పట్టు ఉన్నవారు రాజకీయ అనుభవం ఉన్నవారు కాబట్టి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలని కోరారు , అనంతరం ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర గ్రామ దేవతల పూజారుల సంక్షేమ సంఘం వారి ఆత్మీయ సమ్మేళనంలో వారి సమస్యలు ఎన్నికలు కాగానే పరిష్కరిస్తామని గ్రామానికి మీరు చేస్తున్న సేవలు మరువలేమని దీప దూప నైవేద్య వేతనాలు మీకు అందేలా చూస్తానని మీ కుల సర్టిఫికెట్లు ఇబ్బందులు కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరుకు అన్ని విధాల కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గం అలాగే జిల్లా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు రాష్ట్ర గ్రామ దేవతల పూజారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జంగా గంగాధర్,కొమిరెడ్డి కరం, కల్వకుంట్ల సుజిత్ రావు, కొమిరెడ్డి విజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, డాక్టర్ జె ఎన్ వెంకట్, గంట వెంకటేష్ గంట అయోధ్య, జంగా గంగ స్వామి, గౌరీ లక్ష్మణ్, శివానందం, సతీష్ భవాని, బద్దం గంగాధర్, ఉపేందర్ , అంబలి గంగాధర్, జలంధర్, పురుషోత్తం, నవీన్, ప్రకాష్, మురళి, లక్ష్మీనారాయణ మనోహర్ షాకీర్, జెట్టి లక్ష్మణ్, సంఘ సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com